నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 10, ఫిబ్రవరి 2024 16 పేజీలు


## గ్యాస్ సబ్సిడీ డేటా ఎంట్రీ పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ వెంకట్రావ్



16లో...



### ఇసుక అక్రమ రవాణాపై

# ఉక్కుపాదం

- నూతన విధానం అమలుకు చర్యలు
- రంగంలోకి దిగనున్న ఏసీబీ, విజిలెన్స్
- అక్రమ రవాణా అరికట్టేందుకు జీవో ట్యాగింగ్, జీపీఆర్ఎస్ వినియోగం
- అప్రమత్తమవుతున్న అక్రమ రవాణా దారులు

ప్రభాతవార్త, సూర్యాపేట : ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇక నుండి ఇసుక అక్రమ రవాణా విషయంలో ఉక్కుపాదం మోపనుంది. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంబంధిత ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. హైద్రాబాద్‌లో మైన్స్ ఉన్నతాధికారులతో జరిగిన సమావేశంలో అక్రమ ఇసుక రవాణాకు నూతన విధానాన్ని అమలు చేయాలని, ఈ మేరకు అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దీంతో సంబంధిత అధికారులు ఇసుక మాఫియాను కట్టడి చేసేందుకు అక్రమ రవాణాను అరికట్టేందుకు చర్యలు చేపడుతున్నారు. గత కొంతకాలంగా ఇసుక మాఫియా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. పరిస్థితులను గమనించిన రాష్ట్ర ప్రభుత్వం వివిధ కోణాల్లో సమాచారాన్ని తెప్పించుకుని ఇసుక అక్రమ రవాణా అరికట్టే విషయంలో ప్రత్యేక చొరవ చూపుతుంది. 2వ పేజీలో...


## వైద్యం పేరుతో చెలగాటం

వైద్య నిపుణుల పేరుతో ప్రచార బోర్డులు

- గుంజలూర్ గ్రామంలో ఆర్ఎంపీగా 10 ఏండ్లకు పైగా వైద్యం
- వైద్యం పేరుతో ఎల్ఐసీ ఏజెంట్‌గా ప్రస్థానం
- హాస్పిటల్‌లో డాక్టర్ ఉండడు అతనే సేవలు
- నా హాస్పిటల్ కు వస్తేనే ఊరిలో వైద్యం చేస్తా అని బెదిరింపు
- వైద్యశాఖ అధికారులు స్పందించాలని కోరుతున్న ప్రజలు

సూర్యాపేట, ప్రభాతవార్త: సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఇటీవల దేవుడి పేరుతో ఓ ప్రైవేట్ హాస్పిటల్ ప్రారంభమైంది... గతంలో నడిపిన హాస్పిటల్ యాజమాన్యం వదిలేసి పోవడంతో ప్రస్తుతం ఓ ఆర్ఎంపీ దానిని పేరు మార్చి నడుపుతున్నాడు...ఆర్ఎంపీ వైద్యం లో 20 ఏండ్లకు పైగా చేసిన అనుభవం తో తోటి సహచరుల సహకారంతో హాస్పిటల్ పెట్టాడు... కానీ హాస్పిటల్ బోర్డుపై మాత్రం ఓ ఎంబీబీఎస్, ఎండీ డాక్టర్ పేరు ఉంటుంది..

వివరాలు 2 లో..






## పీవీకి భారతరత్న

- దేశ అత్యున్నత పురస్కారం దక్కిన తొలి తెలుగు తేజం
- జిల్లాలో హర్షాతిరేకాలు

నల్గొండ, ప్రభాతవార్త: తెలుగు తేజం, మాజీ ప్రధాన మంత్రి దివంగత పీవీ నరసింహారావుకు భారత్న పురస్కారాన్ని ప్రదానం చేయనున్నట్లు ప్రధాన మంత్రి మోదీ శుక్రవారం ప్రకటించారు. ఓరుగల్లు ముద్దుబిడ్డ, దివంగత పాములపర్తి వెంకటనరసింహారావుకు అత్యున్నత పౌరపురస్కారం లభించడంతో జిల్లా ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. దేశ అత్యున్నత పురస్కారం దక్కిన తొలి తెలుగు తేజం పీవీ కావడం గమనార్హం. ఈ పురస్కారం తెలంగాణ ప్రజలకు దక్కిన గౌరవమని సీఎం రేవంత్‌రెడ్డి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పేర్కొన్నారు. 2లో...

# ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం

మొదటి పేజీ తరువాయి

ఇసుక అమ్మకాలకు కొత్త పాలసీని అమలు చేయాలని ఘనులు, ఖనిజ వనరుల శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అదికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం రవాణా అవుతున్న ఇసుక విధానం అంతా అవినీతి, అక్రమాలతో నిండిపోవడంతో ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. ఒకే నెంబర్ పర్మిట్‌తో పలు వాహనాల్లో ఇసుక సరఫరా చేస్తున్న విషయం ప్రభుత్వ దృష్టికి వెళ్ళింది. అకస్మిక తనిఖీలు కూడా చేయించారు. అధికారులు నిర్వహించిన తనిఖీల్లో పెద్ద మొత్తంలో ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని స్పష్టం కావడంతో అరికట్టే చర్యల్లో ప్రభుత్వం నిమగ్నమైంది. అధికారులు సైతం ఇసుక అక్రమ రవాణా విషయంలో సమర్ధవంతంగా విధులు నిర్వహించకపోతే చర్యలు తప్పవని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించడంతో అదికారులు జాగ్రత్త పడుతున్నారు. జిల్లాల్లో రెండు, మూడు రోజుల్లో ఏసీబీ, విజిలెన్స్ అధికారులు తనిఖీలు ప్రారంభించనున్నారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలు అవలంభిస్తున్న విధానాలను తెలంగాణలో సైతం అమలు చేసేందుకు ప్రభుత్వం కంకణం కట్టుకుంది. ఈ నేపథ్యంలో ఏసీబీ, విజిలెన్స్ అధికారులు రెండు రోజుల్లో తనిఖీలు ముమ్మరం చేయనున్నారు. ఇసుక క్వారీంగ్ రవాణాకు సంబంధించి అక్రమాలు ఇకముందు జరగకుండా ఉండేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇసుక అక్రమ రవాణాకు బాధ్యులైన ఎంతటి వారినైనా వదిలిపెట్టే సమస్య లేదనే నిర్ణయానికి ప్రభుత్వం వచ్చింది. ఇసుక రీచ్‌లు, డంప్‌లను తనిఖీలను చేయనున్నారు. అదేవిధంగా టోల్‌గేట్ల వద్ద కూడా ఏ వాహనాల్లో ఇసుక అక్రమ రవాణా జరుగుతుందో తెలుసుకోనున్నారు. ఇసుక రీచ్‌లన్నింటిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించడంతో ఇసుక అక్రమ రవాణా దారులు అప్రమత్తం అవుతున్నారు. అనుమతులు లేని స్టోన్ క్రషర్స్‌ను కూడా సీజ్ చేయనున్నారు. చాలా చోట్ల ప్రభుత్వ అనుమతి లేకుండా స్టోర్ క్రషర్స్ నిర్వహిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం సీజ్ చేసేందుకు నిర్ణయించింది. గ్రానైట్, ఖనిజ తవ్వకాలు, అక్రమ రవాణాను అరికట్టేందుకు జియో ట్యాగింగ్, జీపీఆర్ఎస్‌ను కూడా ప్రభుత్వం వినియోగించుకునేందుకు సిద్ధమవుతుంది. ఇప్పటినుండే అధికారులు తనిఖీలు ముమ్మరం చేసి ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి నివేదికలు ఇవ్వనున్నారు. సంబంధిత అధికారులు అక్రమ ఇసుక రవాణా విషయంలో చర్యలు తీసుకోకపోతే విజిలెన్స్, ఏసీబీ అధికారులను రంగంలోకి దింగనున్నారు. ప్రభుత్వానికి ఆదాయం ప్రజల అవసరాలు తీరేలా నూతన పాలసీని అమలు చేసేందుకు ప్రభుత్వం సమాయత్తమవుతుంది. అక్రమ ఇసుక రవాణాతో సమస్యలు ఉత్పన్నం అవుతుండడంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడడంతో ప్రభుత్వం నూతన పాలసీ విధానానికి శ్రీకారం చుట్టి అమలు చేసే దిశగా చర్యలు చేపడుతుంది.

## హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పల్లె నాగేశ్వరరావు నియామకం



హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

హైకోర్టు ప్రముఖ న్యాయవాది, హుజూర్‌నగర్ ప్రాంతనివాసి, మా చిరకాల మిత్రులు, హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమించబడినందున పల్లె నాగేశ్వరరావును ఐఎన్‌టియుసి రాష్ట్ర నాయకులు ఎరగాని నాగన్నగౌడ్, ఆయన మిత్రబృందం హైద్రాబాద్ కోర్టులో కలిసి నాగేశ్వరరావును శాలువా, పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఐఎన్‌టియుసి రాష్ట్ర నాయకులు ఎరగాని నాగన్నగౌడ్ మాట్లాడుతూ చిన్ననాటి స్నేహితుడు,హుజూర్‌నగర్ ప్రాంతవాసి హైకోర్టు పబ్లిక్ ప్రా సిక్యూటర్‌గా నియమించబడటం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్య క్రమంలో చంద్రశేఖర్, వి.విజయ్‌కుమార్‌యాదవ్, ఎండి.షరీఫ్‌బాయ్, అడ్వకేట్ తదితరులు పాల్గొన్నారు.

## హాస్పిటల్ బోర్డుపై ఎంబీబీఎస్ డాక్టర్ పేరు లోపటేమో ఆర్ఎంపీ వైద్య సేవలు

మొదటి పేజీ తరువాయి

కానీ హాస్పిటల్ లోపల డాక్టర్ ఉండడు ఆర్ఎంపీ మాత్రమే వైద్యసేవలు అందిస్తుంటాడు...వేరే గ్రామం నుండి వైద్యం పేరుతో గుంజలూర్ గ్రామానికి వచ్చిన ఆయన 20 ఏండ్లకు పైగా అదే గ్రామంలో వైద్యం చేసి, అదే వైద్యాన్ని అడ్డం పెట్టుకొని ఎల్ఐసీ ఏజెంట్ గా అవతరమెత్తి తాను వైద్యం చేయాలంటే నాకు పాలసీ చెయ్యాలని రెండు చేతుల సంపాదించడం మొదలుపెట్టాడు...ఈ రెండింటి తో రోజుకు వేలల్లో, దాదాపుగా నెలకు లక్షలల్లో సంపాదించడం మొదలుపెట్టాడు... గ్రామంలో రెండు చేతుల సంపాదన సరిపోక ప్రస్తుతం జిల్లా కేంద్రంలో విద్యానగర్ లో ఓ దేవుడి పేరుతో హాస్పిటల్ ను ప్రారంభించాడు... ఆ హాస్పిటల్ లో డాక్టర్ ఉండడు... ఇతనే వైద్య సేవలు అందిస్తున్నాడు.. కానీ ఇటుగా చూడాల్సిన ప్రభుత్వ వైద్యాధికారులు మాత్రం పట్టించుకోకుండా వ్యవహరిస్తుడడంతో ఇతని సంపాదన మూడు పువ్వులు, ఆరుకాయలుగా సాగుతుంది. ఎవరైనా రోగులు నా హాస్పిటల్కి వస్తేనే ఊర్లో వైద్యం చేస్తానని లేకపోతే గ్రామంలో వైద్యం చేసే పరిస్థితి లేదని బెదిరింపులకు గురి చేస్తూ అక్రమ సంపాదన తెరలేపాడు... ఇప్పటికైనా జిల్లా వైద్యశాఖ అధికారులు స్పందించి ఇతనిపై, ఇతని హాస్పిటల్ పై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. హాస్పిటల్ పై విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం... డి ఎం హెచ్ ఓ కోటాచలం ఎంబిబిఎస్ డాక్టర్ పేరును బోర్డుపై ఉంచి ఆర్ఎంపీ డాక్టర్ వైద్యం చేయడం చాలా తప్పు అలాంటి హాస్పిటల్ పై విచారణ చేసి తప్పనిసరిగా చర్యలు తీసుకుంటాం.

## దొంగతనం కేసులో.. ఇద్దరు దొంగల అరెస్ట్



వివరాలు వెల్లడించిన సిఐ నర్సింహ్మారావు

**మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** వ్యసనాలకు బానిసలుగా మారి దొంగతనాలు చేస్తున్న ఇద్దరు శుక్రవారం మిర్యాలగూడ టూటౌన్ పోలీసులకు పట్టుబడ్డారు. మిర్యాలగూడ టూటౌన్ సిఐ నర్సింహ్మారావు తెలిపిన వివరాల ప్రకారం..కనగల్ మండలం యడవెల్లి గ్రామానికి చెందిన పాత నేరస్తుడు రుద్రాక్ష శ్రీను, బేగంపేటలో టెలికాలర్‌గా పనిచేస్తున్న కడప జిల్లా ప్రొద్దుటూర్‌కు చెందిన సంజీవరెడ్డిలు వ్యసనాలకు బానిసలుగా మారారు. ఈజీ మని కోసం దొంగతనాలు చేస్తున్నారు. ఈనెల 6న పట్టణంలోని అశోక్‌నగర్‌లో ఓ ఇంట్లోకి ప్రవేశించి బీరువాలో ఉన్న దిద్దులు, నల్లపూసలగొలుసు, నగదు దొంగిలించారు. పక్క వీధిలో ఇంటి ముందు ఉన్న ద్విచక్రవాహనాన్ని దొంగిలించారు. ద్విచక్రవాహనం జీపిఎస్ లోకేషన్ అధారంగా శుక్రవారం నిందితులను కూకట్‌పల్లిలో అదుపులోకి తీసుకున్నట్లు సిఐ తెలిపారు. రుద్రాక్ష శ్రీనుపై పలు పోలీస్‌స్టేషన్‌లో 40 కేసులు ఉన్నాయి. ఈనెల 1న చర్లపల్లి జైల్ నుండి వచ్చినట్లు తెలిపారు. నిందితులను గుర్తించడంలో ప్రతిభ చూపిన ఎస్ఐలు ఎస్.కృష్ణయ్య, బి.రాంబాబు, హెడ్‌కానిస్టేబులు పి.వెంకటేశ్వర్లు(విటి), కానిస్టేబుల్ రవి, అనిల్, నరేష్, రామకృష్ణలను అభినందించారు.

# పీవీకి భారతరత్న

మొదటి పేజీ తరువాయి

వరంగల్ జిల్లా నర్సంపేట మండలం లక్నేపల్లి గ్రామలో 1921 జూన్ 28న రుక్నాబాయి, సీతారామరావు దంపతులకు పీవీ జన్మించారు. వరంగల్‌లోనే ప్రాథమిక విద్యాభ్యాసం చేశారు. తరువాత హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామనికి చెందిన పాములపర్తి రంగారావు, రుక్మిణమ్మలు ఆయనను దత్తతు తీసుకున్నారు.

### 1957లో అరంగేట్రం

పీవీ తన రాజకీయ జీవితాన్ని జర్నలిస్టుగా ప్రారంభించి, కాకతీయ పత్రిక నడిపారు. అనంతరం 1957లో మంథని నియోజకవర్గం నుంచి శాసనసభకు ఎంపికై రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. రాష్ట్ర మంత్రిగా, ముఖ్యమంత్రిగానే కాకుండా కేంద్ర రాజకీయాల్లో చరగని ముద్ర వేశారు. ఆయన గొప్ప రాజనీతజ్ఞుడు, అపరచాణక్యుడు, గొప్ప మేధావి, బహుభాషా కోవిధుడు. అంచెలంచెలుగా ఎదిగి భారతదేశానికి 9వ ప్రధానమంత్రిగా 1991 నుంచి 1996 దాకా పని చేశారు. ప్రధాన మంత్రి పదవిని అధిష్టించిన మొదటి దాక్షిణాత్యుడు, ఒకే ఒక తెలుగువాడు. ఇలాంటి వ్యక్తి భారతరత్న రావడం పట్ల రాష్ట్ర, జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ సంబురాలు జరుపుకున్నారు.

## సెల్‌ఫోన్ దొంగలు అరెస్టు, రిమాండ్

కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:

కొండమల్లేపల్లి మండల కేం ద్రంలో సెల్‌ఫోన్ దొంగతనంలో ఆరితేరిన 10మంది సెల్‌ఫోన్ దొంగలను చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు ఫిబ్రవరి 2వ తేదీన నేనావత్ సరస్వతి తన ట్యాబ్‌ను బ్యాగ్‌లో పెట్టుకుని కొండమల్లేపల్లి బస్టాండ్‌లో బస్సు ఎక్కుచుండగా గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించడంతో ఫి బ్రవరి 6వ తేదీన మణికొండ కృష్ణ హైదరాబాద్ నుండి నాగార్జునసాగర్ వెళ్లుతుండగా కొండమల్లేపల్లి బస్టాండ్‌లో బస్సు ఎక్కుతుండగా అతని సెల్‌ఫోన్‌ను కూడా గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించడంతో వారి ఫిర్యాదు మేరకు నిఘా ఏర్పాటు చేసి శు క్రవారం ఈ విధంగా సెల్‌పోన్‌లను దొంగిలిస్తున్నటు వంటి 10మంది దొంగలు నలుగురు బాల నేరస్తులతో 10మంది దొంగలను అరెస్టు చేసి వారి నుండి ఒక బలినో కారు 10సెల్‌పోన్‌లను ఒక ట్యాబ్‌ను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు సిఐ ధనుంజయ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో తెలిపారు. ఈ కేసు దర్యాప్తులో కృషి చేసిన దొంగలను పట్టుకున్న కొండమల్లేపల్లి ఎస్ఐ వీరబాబు, సిబ్బంది హేము నాయక్, రైటర్ వెంకటేష్, భాస్కర్, గురువారెడ్డి, రవి, డ్రైవర్ లక్ష్మణ్‌ను సిఐ ధనుంజయ అభినందించారు.

## పీవీకి భారతరత్న అవార్డు రావడం సంతోషకరం



**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** దివంగత ప్రధాని పీవీ నర్సింహారావుకు భారతరత్న అవార్డు రావడం సంతోషకరమని ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి అన్నారు. తెలుగుజాతి ఆణిముత్యం, బహుబాషా కోవిదుడు, ఆర్థిక సంస్కరణల పితామహుడు మాజీ ప్రధాని పీవీ నర్సింహారావును భారత ప్రభుత్వం దేశ అత్యున్నత పురస్కాం భారతరత్నతో గౌరవించింది. పీవీతో పాటు మాజీ ప్రధాని చౌదరి చరణ్‌సింగ్, హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్‌లకు కూడా భారతరత్న ప్రకటించడం సంతోషకరమని ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి అన్నారు.

## నూతన ఎస్ఐ ఏడుకొండల్‌ను సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు




తుంగతుర్తి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:

తుంగతుర్తి మండల నూతన ఎస్ఐగా ఇటీవల పదవి బాధ్యతలను చేపట్టిన ఎస్ఐ ఏడుకొండల్‌ను బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సనా ్మనించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములు, వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్ దొంగరి శ్రీనివాస్, సింహాద్రి, దేవదాసు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్చాలని ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా

**చౌటుప్పల్, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త)**

చౌటుప్పల్, వలిగొండ మండలాల్లో ట్రిపుల్ ఆర్ రోడ్డు విస్తరణలో వ్యవసాయ భూములు కోల్పోతున్న రైతులను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని, ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్‌ను మార్చాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మేక అశోక్‌రెడ్డి, మాటూరి బాలరాజులు మాట్లాడుతూ ట్రిపుల్ ఆర్‌లో భూములు కోల్పోతున్న రైతుల ప్రాణాలను కాపాడాలని, మంత్రి కోమటిరెడ్డి ఇటీవల ప్రకటించిన విధంగా ఔటర్‌కు 60 కిలో మీటర్ల దూరం నుంచి అలైన్‌మెంట్ మార్చాలని డిమాండ్ చేశారు. మందోళ్లగూడెంకు చెందిన రైతుకు ఉన్న భూమి మొత్తం ట్రిపుల్ ఆర్‌లో కోల్పోవడం మూలంగా తీవ్ర మానసిక ఆవేదనకు గురై ఆత్మ హత్య చేసుకున్న మామిడి నర్సిరెడ్డి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలన్నారు. అనంతరం ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు బూర్గు కృష్ణారెడ్డి, చీరిక సంజీవరెడ్డి, వెల్ల నర్సింహరెడ్డి, బోగయ్య, మామిడి జంగారెడ్డి, లక్ష్మీనర్సు, మంద బాలక్రిష్ణారెడ్డి, బుర్రి యాదిరెడ్డి, సప్పిడి భూపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, బోరెం శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.



# అప్పుల బాధ తాళలేక మనస్థాపానికి గురై వ్యక్తి మృతి

**మునగాల (ప్రభాతవార్త):**



మండల పరిధిలోని మాధవరం గ్రామానికి చెందిన మున్కుల వీరశేఖర్(40) అనే వ్యక్తి నడిగూడెం ఎంపీడీఓ కార్యాలయంలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఇతను వివిధ చిట్‌ఫండ్స్ కంపెనీలో అప్పులు తీసుకొని డబ్బులు కట్టలేక మనస్థాపానికి గురై జనవరి 27న రాత్రి 11 గంటల సమయంలో గుర్తు తెలియని పురుగుల మందు తాగి ఎవరికి చెప్పకుండా మూడు రోజుల పాటు ఉండడం జరిగింది. వెంటనే కోదాడ ప్రైవేట్ హాస్పిటల్‌కి తరలించగా వెంటనే ఖమ్మం హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పి.లోకేష్ తెలిపారు.

# దేశవ్యాప్త గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి

**చౌటుప్పల్, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త)**

కేంద్రంలోని మోడీ సర్కార్ అవలంబిన ఉత్పన్న ప్రజా, కార్మిక, విద్యార్థి, యువజన, మహిళా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న చేపట్టిన దేశవ్యాప్త గ్రామీణ బంద్‌లో సకల జనులు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహాంగీర్ కోరారు. శుక్రవారం స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవన్లఓ జరిగిన మండల సిపిఎం కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా విభజించి వారి హక్కులను కాల రాయాలని చూస్తుందన్నారు. ఈ నెల 16న చేపట్టిన బంద్‌లో సకల జనులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మాటూరి బాలరాజు, గంగదేవి సైదులు, బూర్గు కృష్ణారెడ్డి, గడ్డం వెంకటేశం, చీరిక సంజీవరెడ్డి, బొజ్జ బాలయ్య, పల్లె మధు కృష్ణ, కొండ శ్రీశైలం, యాదయ్య, ఆదిమూలం నందీశ్వర్ తదితరులున్నారు.



# రూ.500 గ్యాస్ అమలు కొరకు ప్రభుత్వం సిద్ధం

**గుర్రంపోడ్, ఫిబ్రవరి 9, (ప్రభాతవార్త):**



రూ. 500లకు గ్యాస్ అందించడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. అందుకు గ్రామ కార్యదర్శులు అర్హుల జాబితాను సిద్ధం చేస్తున్నారు. శుక్రవారం ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్ల ద్వారా ఇంటింటికి తిరిగి ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా జాబితాను సిద్ధం చేస్తున్నారు. అతి త్వరలోనే ఈ పథకం అమలులోకి వచ్చే అవకాశం ఉందని కొప్పోల్ గ్రామ కార్యదర్శి సతీష్ తెలిపారు. ప్రజాపాలన దరఖాస్తుల్లో గ్యాస్‌కి సంబంధించిన వివరాలు తప్పుగా నమోదు అయిన వారు గ్యాస్‌బుక్ తీసుకొచ్చి సరి చేసుకోవాలని వారు అన్నారు.

# పివికి భారత రత్న ప్రకటించడం పట్ల హర్షం

**చౌటుప్పల్, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త)**



భారత మాజీ ప్రధాని, ఆర్థికవేత్త స్వర్గీయ పివి నర్సింహారావుకు భారత ప్రభుత్వం భారతరత్న ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రధాని మోడీ, పివిల చిత్ర పటాలకు శుక్రవారం చౌటుప్పల్‌లో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్యగౌడ్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు ధీటుగా భారత్‌ను అన్ని రంగాల్లో ప్రధాని మోడీ అభివృద్ధి చేసి బలమైన దేశంగా నిలిపాడన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలోని 17 పార్లమెంట్ స్థానాల్లో బిజెపి ఘన విజయం సాధించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామనగోని శంకర్, కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, గుజ్జుల సురేందర్‌రెడ్డి, పాలకుర్ల జంగయ్య, దాసోజు భిక్షమాచారి, ఊడుగు యాదయ్య, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, కాసుల వెంకటేశం, ఆలె చిరంజీవి, ఎర్ర గణేష్, సందగళ్ల కిరణ్, ఉష్కాగుల నాగరాజు, ఊదరి రంగయ్య, పిల్ల బుచ్చియ్య, బండారు మహేందర్‌రెడ్డి, సప్పిడి లింగారెడ్డి, పర్నె శేఖర్‌రెడ్డి, లింగస్వామి తదితరులున్నారు.

# బంజారా నూతన అధ్యక్షుడికి ఘనంగా సన్మానం

**హాలియా, (ప్రభాతవార్త ఫిబ్రవరి 9):**



అల్ ఇండియా బంజారా సేవా సంఘం నాగార్జునసాగర్ నియోజకవర్గ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ధనావత్ భాస్కర్‌నాయక్‌ను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడు సపావట్ పాండునాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం హాలియాలోని అర్అండ్‌బి అతిథి గృహంలో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రతి గ్రామంలో భోగ్ బండారు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలన్నారు. అనంతరం భాస్కర్‌నాయక్‌ను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రమావత్ సర్దార్‌నాయక్, దేపావత్ ప్రసాద్‌నాక్, అనిల్‌నాయక్, తులచ్యనాయక్, కుర్ర విజయ్, వంకుడోతు పాండునాయక్, నేనావత్ అశోక్‌నాయక్, సపావట్ మోతీలాల్, సపావట్ బాలు, దత్తు, ముని, లావుడియా, రాంబాబు, సోమ్లా, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన గజ్జల చెన్నారెడ్డి

**గుర్రంపోడ్, ఫిబ్రవరి 9, (ప్రభాతవార్త):**



బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షత పదవికి రాజీనామా చేస్తున్నట్లు గజ్జల చెన్నారెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తన వ్యక్తిగత కారణాల వలన పార్టీకి సమయం కేటాయించలేకపోతున్నానని అందుకే తన పదవికి రాజీనామా చేస్తున్నానని తెలిపారు. 10 సంవత్స రాలు తనను అధ్యక్ష పదవిలో ఉండడానికి సహ కరించిన ప్రజాప్రతినిదులకు మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.


IN THE COURT OF THE HON'BLEXXIV ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURTS, AT HYDERABAD
O.S. No. 24 of 2024

Between:
Gayatri Devi Upadhyay & Others ... PLAINTIFFS
AND
All Concerned & Others ...Defendants

Notice is hereby issued pursuant to the order dated 20.1.2024 of the Hon'ble XIV AdditionalChiefJudge, City Civil Courts at Hyderabad inO.S. No. 24of 2024 filed by Gayatri Devi Upadhyay and OthersagainstAll Concernedand others seeking relief ofDeclaration as legal heirs of Late. Jawarilal Upadhyay in respect of Schedule of Properties as mentioned below. The Hon'ble court was pleased to order notice to the general public / interested persons in respect of the said Suit Schedule Propertiesmentioned below to raise their objections if any, in granting legal heir declaration in favour of Plaintiffs whoare successors in interest / legal heirs of Late. Jawarilal Upadhyay by the next date of hearing i.e. on 01.03.2024and failing which, their right / objection shall stand forfeited and the matter shall be decided by the Hon'ble Court exparte.

SCHEDULE OF PROPERTY
Schedule Property - E
All the property bearing Plot bearing No.563, in Sy.Nos.365 & 366, admeasuring an area of 300 Sq.yards or 250.9 Sq.meters, situated at "VINOOTHNA AVENUE", Konda-Madugu Village, Bibinagar Mandal, Nalgonda Dist, Telanagana bounded as follows:-North : Plot No.564, South : 30' Wide Road,East : Plot No.580,West : 40' wide Road.

-S/d- NIKHIL KHADKIKAR, POOJA KASHIKAR, SAKSHAM GOGIA
Advocates
#5-1-941 to 947, Street No. 16, Jambagh, Hyderabad - 500012, Contact No. 9666985926, (Counsel for Plaintiffs)


# రాష్ట్ర స్థాయి జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలకు అకాంక్ష విద్యార్థుల ఎంపిక

**హాలియా, (ప్రభాతవార్త ఫిబ్రవరి 6):**

జనవరి 30 జరిగిన జిల్లా స్థాయి జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలలో హాలియా మున్సిపాలిటీలోని అకాంక్ష పాఠశాలకు చెందిన విద్యార్థి ఆర్.సునీల్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 10,11,12 తేదీలలో వరంగల్ జిల్లా హన్మకొండలో జరిగే పోటీలలో పాల్గొననున్నట్లు పాఠశాల యజమాన్యం పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలకు పాఠశాల విద్యార్థులు ఎంపిక కావడం సంతోషకరమని, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని మంచి ప్రతిభను కనబరిచి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని, జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని అకాంక్షించారు. పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోదాల రవీందర్, కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్‌రావు, డైరెక్టర్ ఉన్నం శ్రీనుబాబు, పీఈటీ అవుల చంద్రశేఖర్‌యాదవ్, అధ్యాపక బృందం అభినందించారు .



# బీఆర్ఎస్ పార్టీని వీడే ప్రసక్తే లేదు

-బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గింజుపల్లి రమేష్

అనంతగిరి ప్రభాతవార్త:

బీఆర్ఎస్ పార్టీని వీడే ప్రసక్తే లేదని, కేసీఆర్ నాయకత్వంలో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి సారధ్యంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అనంతగిరి మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానిని అనంతగిరి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గింజు పల్లి రమేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఖానాపురం గ్రామం లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కోదాడ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఓడిపోయిన అనంతరం మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అనంతగిరి మండలం నాయకులను, కార్యకర్తలను పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశాలు దాటి ఎక్కడ మేము వ్యతిరేకంగా పనిచేయలేదు అన్నారు. ఇప్పటికీ పార్టీ విధి విధానాలకే కట్టుబడి ఉన్నామని, పార్టీ ఇచ్చిన ప్రతి పిలుపుకు మేము స్పందిస్తూనే ఉన్నామన్నారు. ఎక్కడ ఎవరో చెప్పిన మాటలు నమ్మకుండా పార్టీ కోసం కష్టపడిన ప్రతి నాయకుడిని, కార్యకర్తని గుర్తించుకోవాలని ఆయన విజ్ఞప్తి



చేశారు. అనంతరం ఈనెల 13వ తారీకు నల్లగొండలో కేసీఆర్ సభను విజయవంతం చేసేందుకు మండల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల సమన్వయ కమిటీ సభ్యులు విశ్వేశ్వరరావు, ఐతబోయిన వెంకటేశ్వర్లు, నల్లా భూపాల్ రెడ్డి, ఎండి అఫ్జల్, పి.వీరయ్య, రాజమోహన్ రెడ్డి, గరిడేపల్లి సైదులు, ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటర్నతం, రామా నాయక్, పూర్ణచందర్‌రావు, ధన్వంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ఖాతాదారుల శ్రేయస్సే సుధా బ్యాంక్ ప్రధాన లక్ష్యం

కోదాడ రూరల్,ప్రభాతవార్త:



ఖాతాదారుల శ్రేయస్సుకు సుధా బ్యాంకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ అన్నారు. శుక్రవారం బ్యాంకులో కోదాడకు చెందిన బూర్గుల లక్ష్మి 2022లో రూ.4లక్షల రుణం తీసుకుని చెల్లి స్తుండగా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. నాడు రుణం మంజూరు సమయంలో బ్యాంకు మేనేజ్‌మెంట్, మేనేజర్ ఖాతాదారుల శ్రేయస్సు ను దృష్టిలో పెట్టుకొని భీమా సౌకర్యం కల్పించడం జరిగింది. మిగిలిన రుణం చెల్లించాల్సిన అవసరం లేకుండా ఇన్స్యూరెన్స్ సంస్థ నుండి మంజూరు అయిన మూడు రూ.3,50,000 చెక్కును లక్ష్మీ భర్త శ్రీనివాస రావుకు అందజేశారు. సుధా బ్యాంకు కల్పించే సేవలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ రవికుమార్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# అవగాహనతోనే రోడ్డు ప్రమాదాల నివారణ

కోదాడ రూరల్,ప్రభాతవార్త:



రోడ్డు నియమ నిబంధనలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉంటేనే ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని కోదాడ డిఎస్పి ప్రకాష్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బాబులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని లారీ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 35వ జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో వారు ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ, నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నివారణ సమిష్టి బాధ్యతగా గుర్తించాలని అన్నారు. ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై లారీ యజమానులకు, డ్రైవర్లకు వివరిస్తూ అవగాహన కల్పించారు. అనంతరం ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి అంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ రాము, ఎస్ఐ యాదవేందర్ రెడ్డి, కోదాడ అసోసియేషన్ అధ్యక్షులు కనగల నాగేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర లారీ ఓనర్స్ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు, తూనం కృష్ణ, యలమంచల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# పీవీ నరసింహారావుకు భారతరత్న ప్రకటించడం హర్షనీయం

-సామాజిక ఉద్యమాకరులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ

మునగాల ప్రభాతవార్త:

తెలంగాణ ముద్దుబిడ్డ, బహుభాషా కోవిదులు, గొప్ప రాజనీతిజ్ఞుడు, భారత మాజీ ప్రధాని పీవి నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించడం పట్ల మండల పరిధిలోని నరసింహపురం గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు.

# తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్‌గా చింతాబాబు మాదిగ


కోదాడ రూరల్,ప్రభాతవార్త:



తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కోదాడ పట్టణానికి చెందిన చింతా బాబు మాదిగ నియామకం అయ్యారు. శుక్రవారం హైదరాబాదులో జరిగిన రాష్ట్ర స్థాయి సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య చింతాబాబును తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చింతాబాబా మాదిగ మాట్లాడుతూ.. తనను రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్యకు, కోర్ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసి తెలంగాణ ఎమ్మార్పీఎస్‌ను బలోపేతం చేసే దిశగా తను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

# ఆదర్శ పాఠశాలకు కేతిరెడ్డి ఫౌండేషన్ ఆపన్న హస్తం

మునగాల ప్రభాతవార్త:



మునగాల మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థుల యొక్క సౌకర్యార్థం మునగాల మండలం గణపవరం గ్రామానికి చెందిన కేతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి వారి యొక్క కేతిరెడ్డి ఫౌండేషన్ ద్వారా సుమారుగా రూ.2లక్షలు విలువ చేసే విద్యార్థులు కూర్చునుటకు అవసరమైనటువంటి 50 డ్యూయల్ డెస్క్ బెంచీలను అందజేశారు. ఈ సందర్భంగా వారికి పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు.

# అటెండర్ మృతికి సంతాపం

నడిగూడెం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :



మండల పరిషత్ కార్యాలయంలో అటెండర్‌గా పనిచేస్తున్న వీరశేఖర్ మృతిపట్ల పలువురు ప్రజాప్రతినిధులు సంతాపం ప్రకటించారు. శుక్రవారం మృతుని కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన పార్థివదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వీరశేఖర్ మృతి బాధాకరమని ఎంపీపీ యాతాకుల జ్యోతి, మధుబాబు అన్నారు. కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పి కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సయ్యద్ఇమామ్, శ్రీని వాస్, ఖాసీంబాబు, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్హుల వివరాలు సేకరణ

నడిగూడెం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :

200ల యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ రూ.500లకు గ్యాస్ సిలిండర్ అమలులో భాగంగా శుక్రవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో అర్హుల వివరాలను సేకరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆధార్‌కార్డ్, మొబైల్ నెంబర్‌లు గ్యాస్ పుస్తకాల వివరాలను సేకరించారు. ప్రజాపాలనలో ధరఖాస్తులు చేసుకోగా ఇచ్చిన రశీదులను కూడా పరిశీలించారు. మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాలలో అర్హుల నుండి వివరాలను సేకరించారు. వచ్చే నెల నుండి రూ.500లకు గ్యాస్ సిలిండర్, 200ల యూనిట్ల లోపు ఉచిత విద్యుత్‌ను అమలు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణం చేపట్టాలి

నడిగూడెం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :

మండలంలోని నారాయణపురం క్రాస్ రోడ్డు నుండి కిలోమీటర్ దూరం అసంపూర్తిగా ఉన్న రోడ్డు నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. 4,5 సంవత్సరాలుగా కంకర తేలి గుంతలు పడి రోడ్డు అధ్వానంగా తయారైందని అన్నారు. దీంతో రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. గత కొంతకాలంగా గ్రామస్తులు పలు పార్టీల నాయకులు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఆందోళన చేసినప్పటికి ఫలితం లేకుండా పోయింది. నిత్యం రహదారి గుండా ఎన్నో గ్రామాలకు వాహనాలు ప్రయాణిస్తుంటాయి. గుంతలు పడి కంకర తేలి అధ్వానంగా ఉండడంతో ద్విచక్రవాహన చోదకులు కిందపడిన సంఘటనలు కూడా చోటుచేసుకున్నాయి. నిధులు మంజూరు అయినప్పటికి రోడ్డు నిర్మాణం చేపట్టకపోవడంతో ప్రజల ఇబ్బందులు తొలగడం లేదు. వెంటనే అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణ పనులు పూర్తిగావించాలని ప్రజలు కోరుతున్నారు.

# కళాకారుల అవగాహన

పెద్దపల్లి, ప్రభాతవార్త:

కలెక్టర్ ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత, డ్రగ్స్, మాదక ద్రవ్యాలపై పెద్దపల్లిలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం ఆట పాటలతో శుక్రవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాకారులు గుండ్ల స్నేహలత, దయానర్సింగ్, బుర్ర శంకర్ గౌడ్, ఢిల్లీ వెంకటస్వామి, సాన గుండా రవీందర్, నారగోని సరిత, స్పందన, శ్వేత, ఉప్పు స్పందన తదితరులున్నారు.

# ఉపాధ్యాయ ఉద్యమ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిన నాలుగక్షరాలు పిఆర్‌టియు

– సంఘం ఆవిర్భావ వేడుకలలో జిల్లా అధ్యక్షులు కర్రు సురేష్

పెద్దపల్లి, ప్రభాతవార్త.

ఉపాధ్యాయ ఉద్యమ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిన నాలుగక్షరాలు పిఆర్‌టియు అని సంఘం జిల్లా అధ్యక్షుడు కర్రు సురేష్ ప్రొగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ గత 53 సంవత్సరాలుగా ఉపాధ్యాయ సేవలో అనేక ప్రభుత్వాలను ఒప్పించి ఉపాధ్యాయ లోకానికి ప్రయోజనం కలిగించే రీతిలో ఎన్నో ప్రభుత్వ ఉత్తర్వులను ఇప్పించిందని అన్నారు. సంఘం 54వ ఆవిర్భావ దినం సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని మండల వనరుల కేంద్రం ఆవరణలో పిఆర్‌టియు పతాకాన్ని ఆవిష్కరించి, తదనంతరం సంఘ పటిష్టతకు, అభివృద్ధికి ఆవిర్భావం నుంచి పాటుపడిన సీనియర్ నాయకులు దండ నర్సింహ రెడ్డి, మోత్కూరి నారాయణ, రామస్వామి, కిషన్ రావు, తన కుమారున్ని ఐఎఎస్ అధికారిగా తీర్చిదిద్దిన ఆవుల లక్ష్మయ్య, ఇటీవల తెలుగులో డాక్టరేట్ సాధించిన డి.లక్ష్మణ్ కుమార్‌లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగామాట్లాడుతూ గత 53 సంవత్సరాలుగా సుస్థిరంగా అభివృద్ధి చెందుతూ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 85వేల



సభ్యత్వం కలిగిన చరిత్ర సృష్టించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు కృష్ణమూర్తి, రాష్ట్ర నాయకులు బాసెట్టి రవినందన్ రావు, మెరుగు రాజమౌళి, ఆకుల రాజన్న, కాసర్ల శ్రీనివాస్, సంది సంపత్ రెడ్డి, చిలువేరు సదాశివ, ఇరుగురాల ఓదెలు, పెర్కారి శ్రీధర్ రావు, కర్నె రాజు, కర్రె ప్రవీణ్, జిల్లా నాయకులు శ్రీరాముల రాజయ్య, సంతోష్ కుమార్, వివిధ మండలాల అధ్యక్షులు మెతుకు తిరుపతి, మారెల్లి శ్రీనివాస్ రెడ్డి, మహేష్ తదితరులున్నారు.

# పీవీ నరసింహారావుకు భారతరత్న ప్రకటించడం తెలుగు రాష్ట్రాలకే గర్వకారణం: వట్టిపల్లి

రాజాపేట, ప్రభాతవార్త :



ప్రధాని నరేంద్ర మోడీ భారత ప్రభుత్వం తెలుగు రాష్ట్రాల మాజీ ప్రధాని పీవీ నరసింహారావు బహు భాషా పండితుడు, మేధావి, భూసంస్కరణల భారతదేశానికి తెచ్చిన మొట్టమొదటి తెలుగు బిడ్డ భారతరత్న అవార్డు ఇవ్వడం తెలుగు రాష్ట్రాలకు గర్వకారణం అని, అదేవిధంగా మాజీ ఉప ప్రధాని లాల్ కృష్ణ అద్వానీ, బీహార్ రాష్ట్రానికి చెందిన కర్పూర ఠాగూర్ రాజకీయాల్లోకి ఎంతోమందికి గురువుగా నిలిచిన భారతరత్న అవార్డు ఇవ్వడం చాలా సంతోషం అని, వీరి ఆశయ సాధనకు అందరూ ముందుకు తీసుకెళ్లాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో తెలంగాణ ప్రధానమంత్రిగా చేసిన పీవీ నరసింహారావు అంత్యక్రియలు కూడా చేయని ప్రభుత్వం కాంగ్రెస్ అని విమర్శించారు. ఇప్పుడు తెలుగువారి కళల స్వప్నం నెరవేరిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కాసోజు సంపత్ ఆధ్వర్యంలో జరిగింది. స్వీట్స్ పంచి బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అశోక్ గౌడ్, బీసీ మోర్చా జిల్లా కార్యదర్శి చెర్లపల్లి లక్ష్మణ్, బూత్ అధ్యక్షులు బీరప్ప, నాయకులు శ్రీనివాస్ నాయక్, మేకల రమేష్, రవి, వజ్జల భరత్చింతల కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బొమ్మల కొలువు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్‌సిఓఎ క్లబ్‌లో శుక్రవారం బొమ్మల కొలువును వైభవంగా నిర్వహించారు. లేడీస్ క్లబ్ ఏరియా అధ్యక్షురాలు మాలతి సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సింగరేణి సిఅండ్ఎండి సతీమణి శారద బలరాం ముఖ్య అతిథిగా, విశిష్ట అతిథిగా డైరెక్టర్ ఆపరేషన్స్ అండ్ పా సతీమణి కల్యాని శ్రీనివాస్ హాజరై జ్యోతి ప్రజల్వన చేసి, కొబ్బరి కాయను కొట్టి అమ్మవారికి పూజలు చేసి క్యాక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ సంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. కార్యక్రమంలో జిఎం కార్పొరేట్ రక్షణ గురవయ్య, ఏరియా జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ, జిఎం రెస్క్యూ వెంకటేశ్వర్లు, జిఎంల సతీమణులు లక్ష్మి శ్రీనివాస్, విజయలక్ష్మి వెంకటేశ్వర్లు, ప్రియదర్శిని కెవి రావు, పద్మ వెంకటేశ్వర్లు, లలిత గుప్తా, లేడీస్ క్లబ్ సభ్యులు కల్పన, సృజన, లత, మంజూ, శోభన, కవిత తదితరులున్నారు.

# యుపిఎఫ్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్‌గా బండారి శ్రీనివాస్ గౌడ్

**పెద్దపల్లి, ప్రభాతవార్త.** యునైటెడ్ పూలే ఫ్రంట్ (యుపిఎఫ్) పెద్దపల్లి జిల్లా కన్వీనర్‌గా బండారి శ్రీనివాస గౌడ్ నియమితులయ్యారు. భారత జాగృతి సమన్వయంతో యుపిఎఫ్ ఉద్యమాలు బిసి సంఘాల మేధావులు, ప్రజా సంఘాలతో సంయుక్తంగా కార్యాచరణ చేపట్టడం జరిగింది. ఫిబ్రవరి 12న మహాధర్నా అన్ని జిల్లాల్లో యుపిఎఫ్ కమిటీ నిర్మాణాల్లో భాగంగా పెద్దపల్లి జిల్లా కన్వీనర్‌గా బండారి శ్రీనివాస్ గౌడ్‌ను నియమిస్తున్న సంస్థ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తెలిపారు. ఈ సందర్భంగా నియమితులైన బండారి శ్రీనివాస్ గౌడ్ కల్వకుంట్ల కవితను కలిసి పూలబొకే అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. బిసి డిమాండ్ల పరిష్కారం కోసం తన సాయశక్తుల పోరాటాలు చేస్తానని ఈ సందర్భంగా ఆయన అన్నారు. కార్యాచరణలో భాగంగా ఈ నెల 12న హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద మహాధర్నా చేపట్టాలని నిర్ణయించారని, దీన్ని అన్ని బిసి సంఘాలు, ప్రజా సంఘాలను ఆహ్వానిస్తున్నామని తెలిపారు.



# కళాకారుల అవగాహన

పెద్దపల్లి, ప్రభాతవార్త.



కలెక్టర్ ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత, డ్రగ్స్, మాదక ద్రవ్యాలపై పెద్దపల్లిలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం ఆట పాటలతో శుక్రవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాకారులు గుండ్ల స్నేహలత, దయానర్సింగ్, బుర్ర శంకర్ గౌడ్, ఢిల్లీ వెంకటస్వామి, సాన గుండా రవీందర్, నారగోని సరిత, స్పందన, శ్వేత, ఉప్పు స్పందన తదితరులున్నారు.

# రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు రైజింగ్ సన్ పాఠశాల విద్యార్థులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



జనవరి 14న గోదావరిఖనిలోని డీగ్రీ, పిజి కళాశాలలో జిల్లా స్థాయి జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, ఈ నెల 10, 11న హన్మకొండ జిల్లా ధర్మసాగర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు స్థానిక రైజింగ్ సన్ పాఠవాల విద్యార్థులు అరికిల్ల అర్పన్, ఉమా మమేష్ ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు తగురం తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సయీద్ అహ్మద్, ప్రాధానోపాధ్యాయులు హకీంఖాన్ విద్యార్థులను అభినందించారు.

# ఖమ్మంలో జరిగే టిపిటిఎఫ్ మహాసభలకు తరలి రావాలి

**వేములవాడ, ప్రభాతవార్త.** ఈ నెల 11, 12 తేదీలలో ఖమ్మంలో జరిగే టిపిటిఎఫ్ మహాసభలకు ఉపాధ్యాయులు తరలి రావాలని టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సెల్ సభ్యులు బాలచందర్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేరుకుపోయిన విద్యా సమస్యలను తీర్చుకోవడానికి విద్యా వ్యవస్థకు, రాజకీయ వ్యవస్థకు మధ్య ఉన్న అంతరాయం పూడ్చే దిశగా ప్రయత్నం చేసుకోవడానికి విద్య సదస్సుకు హాజరు కావాలని తెలిపారు. ప్రతి ఉపాధ్యాయుడు ఈ సదస్సుకు హాజరు కావాలని పిలుపునిచ్చారు.

# పేద ఆర్యవైశ్య కుటుంబానికి సహాయం

కోదాడ రూరల్,ప్రభాతవార్త:



వాసవి క్లబ్ కోదాడ ఆధ్వర్యంలో పేద ఆర్యవైశ్య కుటుంబానికి చెందిన ఆకుల వెంకన్న, లక్ష్మిల కుమారుడు సందీప్‌కి అపెండిసైటిస్ ఆపరేషన్ నిమిత్తం దాతల సహకారంతో రూ.30,617 అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు వంగవీటి నాగరాజు, సెక్రెటరీ చిత్తలూరి భాస్కర్ రావు, కోశాధికారి వెంపటి ప్రసాదు, రీజియన్ చైర్మన్ చల్లా లక్ష్మీ నరసయ్య, ఐపిసి చల్లా విజయ్ శేఖర్, డిఐలు జగినీ ప్రసాదు, వంగవీటి లోకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పురస్కారాల గ్రహీతకు సన్మానం

ముస్తాబాద్, ప్రభాతవార్త.

స్వామి వివేక నంద జన్మదినం సందర్భంగా పురస్కారం, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాల సందర్భంగా పురస్కారం అందుకున్న బ్రహ్మశ్రీ రాజూరి సద్గుణ చారిని శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పురస్కార గ్రహిత బ్రహ్మశ్రీ రాజూరి సద్గుణ చారికి స్వర్ణకార సంఘం మండల అధ్యక్షుడు చింతోజు బాలయ్య, విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్షుడు నర్మల సద్గుణ చారి, పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు చింతోజు కిషన్ చారి, వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానం చైర్మన్ చింతోజు శ్రీనివాస చారి, ఓరగంటి బ్రహ్మచారి, చింతోజు సంతోష్ చారి, పొలాల రాం ప్రసాద్ చారిలు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించి, పురస్కారం అందుకోవడం పట్ల రాజూరి సద్గుణ చారికి అభినందనలు తెలిపారు.




# గాంధీజిలో కుష్టువ్యాధిపై అవగాహన

**చండూరు,9ఫిబ్రవరి,ప్రభాతవార్త:**

స్థానిక గాంధీజి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో శుక్రవారం జాతీయ కుష్టు వ్యాధి వ్యతిరేక కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు కుష్టువ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పారామెడికల్ ఆఫీసర్‌లు మహ్మద్ అనీఫ్,చంద్రశేఖర్, చండూరు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మాస రాజు విద్యార్థులతో మాట్లాడుతూ కుష్టువ్యాధిగ్రస్తుల పట్ల ఎలాంటి వివక్షత చూపకుండా వారి ఆత్మగౌరవాన్ని పరిరక్షించాలన్నారు. ఎవరికైనా చర్మంపై మచ్చలు ఉండి సర్శ కోల్పోయినా,వాటిని తాకినప్పుడు నొప్పి తెలియక పోయనా మచ్చలపై వెంట్రుకలు పెరగకపోయినా వారు తొందరగా దగ్గరలో ఉన్న ఏదైనా ప్రభుత్వ వైద్యశాలలో సంప్రదించాలని, కుష్టు వ్యాధిని తొందరగా గ్రహించి మందులు వాడినచో తొందరగా తగ్గడానికి అవకాశం ఉంటుందని లేనిచో అంగవైకల్యం ఏర్పడే ప్రమాదం ఉందని తెలిపారు. విద్యార్థులంతా ఈ లక్షణాలను ఇంటివద్ద తల్లిదండ్రులకు , పరసర ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు,గాంధీజి విద్యా




సంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణ మూరినత వివి నరసింహారావు,ఏఎన్ఎం సౌజన్య, ఆశావర్కర్లు నాగమణి, జ్యోతి,సంతోషి ,దుర్గ,తురుణి,అంగన్వాడీ టీచర్స్ సునీత, కేదారి, విజయనిర్మల, జగదీశ్వరి, ఆస్మాబేగం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని ఎర్ర రక్షణ

**చండూరు/గట్టుప్పల,9ఫిబ్రవరి,ప్రభాతవార్త:**

ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్‌డే సందర్భంగా తెలంగాణ శాస్త్ర సాంకేతిక మండలి పర్యావరణ పరిరక్షణ మరియు శిక్షణ పరిశోధన కేంద్రం హైద్రాబాద్ ఆధ్వర్యంలో సుస్థిర భవిష్యత్తుకోసం సైన్స్ అనే అంశాలపై మండల ,జిల్లా, రాష్ట్ర స్థాయిలలో పోటీలను నిర్వహిస్తోంది. అందులో భాగంగా శుక్రవారం నాడు చండూరు,గట్టుప్పల మండల స్థాయిలో “ఇ వ్యర్థాలను తొలగించడం’ ’ అనే అంశంపై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చండూరులో నిర్వహించిన ఉపన్యాస పోటీలలో తేరట్పల్లి పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న



విద్యార్థిని ఎర్ర రక్షణ జిల్లా స్థాయి ఎంపికైనట్లు పాఠశాల సాంస్కృతిక ఉపాధ్యాయుడు ఉదావత్ లచ్చిరామ్ శుక్రవారం తెలిపారు. ఈ నెల 12న డైట్ కళాశాలలో నిర్వహించే పోటీలను నిర్వహిస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిని ప్రోత్సహించిన ఉపాధ్యాయులు వి.సాయిరాం,ఉదావత్ లచ్చిరామ్‌లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు నరసింహ, రాణి, వెంకటేశ్వర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

# సన్‌షైన్ పాఠశాలలో కుష్టువ్యాధిపై అవగాహన

**చండూరు రూరల్,9ఫిబ్రవరి,ప్రభాతవార్త:**

స్థానిక సన్‌షైన్ పాఠశాలలో జిల్లా పారామెడికల్ ఆఫీసర్ ఆరిఫ్ విద్యార్థులకు జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలనపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ వ్యాధి మైకో బ్యాక్టీరియా లెప్రీ అనే బ్యాక్టీరియా వల్ల వస్తుందని, చర్మానికి, నరాలకు పోకుంతుందని తెలిపారు. తొందరగా గుర్తింస్తే వ్యాధి నయం చేయవచ్చని వ్యాధి లక్షణాలను వివరించారు.పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న మాట్లాడుతూ ఈ వ్యాధిని యండిటి విధానంలో పూర్తిగా నయం చేయవచ్చని తెలిపారు.అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పారామెడికల్ ఆఫీసర్ ఆరిఫ్,పాఠశాల




కరస్పాండెంట్ కోడి వెంకన్నతోపాటు పాఠశాల డైరెక్టర్ కోడిసుష్మ, డాక్టర్ మాస రాజు, సిహెచ్‌ఓ నర్సింహరావు, ప్రిన్సిపాల్ రవికాంత్, లతీఫ్ పాషా, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు,ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 187 మంది హోమ్ గార్డ్స్ ఆఫీసర్స్ స్థానచలనం

**ప్రభాతవార్త సూర్యాపేట :**



సూర్యాపేట జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లు, విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న 187 మంది హోమ్ గార్డ్స్‌కు జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఐపిఎస్ ఎస్పి కార్యాలయం నందు కౌన్సిలింగ్ నిర్వహించి సీనియారిటీ ప్రకారం బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాటాల్డతూ.. పోలీసు శాఖలో హోమ్ గార్డ్స్ పని చాలా ముఖ్యమైదని, విలువైన సేవలు అందిస్తున్నారని తెలిపారు. సిబ్బంది అందరూ పారదర్శకంగా పనిచేయాలని, క్రమ శిక్షణ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నందు అడ్మిన్ అదనపు ఎస్పి నాగేశ్వరరావు, ఏఆర్ అదనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి, ఆర్ఐ నారాయణ రాజు, హోమ్ గార్డ్స్ ఇంచార్జి ఆర్ఎస్ఐ అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్‌లో దివీస్ ఉచిత వైద్య శిబిరం

**చౌటుప్పల్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని టిఎస్.మోడల్ స్కూల్‌లో దివీస్ యాజమాన్యం సౌజన్యంతో శుక్రవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని పాఠశాల ప్రిన్సిపల్ దీపా ప్రారంభించారు. ఈ సందర్భంగా డా॥జయంత్‌కుమార్, డా॥సౌజన్యల ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం దివీస్ యాజమాన్యం విద్యార్థులకు సమకూర్చిన స్కూల్ బ్యాగులు, సైండిల్స్, మెడిసిన్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ, వైద్య బృందం తదితరులున్నారు.



# యువజ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా చెరుపల్లి సాయిరాం

**చండూరు,9ఫిబ్రవరి,ప్రభాతవార్త:**

యువజ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా,మునుగోడు కోఆర్డినేటర్‌గా చండూరు పట్టణానికి చెందిన చెరుపల్లి సాయిరాంను ఎన్నిక చేసినట్లు తెలంగాణ యువజన కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ పోలగోని రామకృష్ణయాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా సాయిరాం మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామ పంచాయతీకి కుర్చీలు అందజేత

**మర్రిగూడ,9ఫిబ్రవరి,ప్రభాతవార్త:**



మండలంలోని ఇందుర్తి మేటి చందాపూర్ నూతన గ్రామ పంచాయతీలలో కుర్చీల లోటు ఉండటంతో గ్రామ ప్రజల కోరిక మేరకు శుక్రవారం బిఆర్ఎస్ మండల నాయకులు ఏరుకొండ అబ్బయ్య 10 కుర్చీలు పంచాయతీ కార్యదర్శి మల్లేష్‌కు అందజేశారు.ఈ సందర్భంగా దాత ఏరుకొండ అబ్బయ్యను ఎంపిటిసి సరిత నగేష్,తాజా మాజి సర్పంచ్ లక్ష్మిప్రసన్నలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నామాపూర్ ఎంపిటిసి సరిత నగేష్, తాజా మాజిసర్పంచ్ జంగిలి లక్ష్మి ప్రసన్న రవి ,ఏరుకొండ నరేష్, ఏరుకొండ లింగస్వామి, పగిల్ల శంకర్,నాగబండి నరసింహ, నాగబండి మురళి, సిలివేరు రమేష్, లపంగి భిక్షం, దొడ్డి శ్రీను, బొల్లోజు వెంకటాచారి , శ్రీరామదాసు సత్యనారాయణ చారి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ బాలిక దినోత్సవం

**నాంపల్లి,9ఫిబ్రవరి,ప్రభాతవార్త:**




జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని కస్తూరిబా, మోడల్ స్కూల్ విద్యార్థులకు శుక్రవారం వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిడబ్ల్యూఓ కృష్ణవేణి హాజరై విద్యార్థులకు ప్రథమ,ద్వితీయ తృతీయ బహుమతులను అంద జేశారు. అనంతరం మాట్లాడుతూ బాలికల సాధికారతపై అవగాహన కల్పిం చారు. అదేవిదంగా టోల్‌ఫ్రీ నెంబర్ 100పై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపివో లావ్యణ్యకుమారి పాల్గొని మాట్లా డుతూ ధ్యానం, వ్యక్తిగత పరిశుభ్రత,తదితర విషయాలపై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు.బాలికల విద్య ప్రాముఖ్యతపై ఎంపిడివో శేషుకుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో కెజిబివి పాఠశాల ప్రత్యేక అధికారిణి డి.విజయశ్రీ, ఐసిడిఎస్ సూపర్వైజర్ శశికళ, విజయలక్ష్మి, వసంత, పాఠశాల ఉపాధ్యాయులు, కానిస్టేబుల్ మౌనిక పాల్గొన్నారు.

# బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి





జిల్లా అధ్యక్షుడు డా. నాగం వర్షిత్ రెడ్డి

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 09,ప్రభాతవార్త:*

రానున్న లోక్‌సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు డా. నాగం వర్షిత్‌రెడ్డి అన్నారు. గావ్ ఛలో బస్తీ ఛలో కార్యక్రమంలో భాగంగా శుక్ర వారం ఆయన మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో విస్తృతంగా పర్య టించారు. వివిధ వర్గాల వారిని కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. సమస్యలు పరిష్కారం కావాలంటే భువనగిరి పార్లమెంట్ స్థానం నుండి బిజెపి అభ్యర్థిని గెలిపించాల్సిందిగా కోరారు. కేంద్రంలో మళ్ళీ బిజెపి అధికారంలోకి వస్తే బడుగు బలహీన వర్గాల ఉన్నతికి మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు.ఈ సందర్భంగా వివిధ నినాదాలను గోడలపై రాశారు స్వయంగా మరోసారి మన మోడీ సర్కార్ అనే స్లోగన్స్ రాసి రంగులేశారు. గ్రామంలో జెడ్పి ఉన్నత పాఠశాలకు వెళ్ళి విద్యార్థు లను ఉద్దేశించి మాట్లాడుతూ లక్ష్యాన్ని నిర్ధేశించుకొని చదవా లన్నారు. ప్రధాని మోడీ నిర్వహించే పరీక్ష పే చర్చా కార్యక్రమాన్ని వీక్షించాలని సూచించారు. అందుకు సహకరించాలని గురువును సన్మానించి, కర పత్రాన్ని అందజేశారు. గ్రామానికి చెందిన కంచర్ల యాదగిరిరెడ్డి, కంచర్ల జెన్నారెడ్డి, గుత్తా నర్సింహరెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అంతకుముందు స్థానిక శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్య క్రమంలో బిజెపి నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ మైల నరసింహ, మండల అధ్యక్షులు పొట్లపల్లి నర్సింహ్మాగౌడ్, ఎస్సీ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ కోరబోయిన లింగస్వామి, బూత్ ఆధ్యక్షులు ఉయ్యాల లింగస్వామి, ఈదుల పవన్, పాలకూరి వెంకన్న, నాయకులు మాస శ్రీనివాస్, అనంతుల మల్లేష్, సాగర్ల వెంకన్న, ఊడుగు శ్యాం, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఆర్థిక సహాయం అందజేత

*చిట్యాల, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త:*



తమతోపాటు పనిచేసే పేయింటర్ గండమల్ల శ్రీనివాస్ కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. తోటి పెయింటర్లు చిట్యాల మండల పెయింటర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ. 13వేలు ఆర్థిక సహాయాన్ని శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారికి అండగా ఉంటామని తెలిపారు.

# యాసంగి వరిలో సస్యరణక్ష చర్యలు మరియు మిరప పంట గురించి తీసుకోవలసిన జాగ్రత్తలు

*కేతేపల్లి, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త:*

వరిలో సస్యరణక్ష చర్యలు మరియు మిరప పంట గురించి తీసు కోవలసిన జాగ్రత్తలు శుక్రవారం కేతేపల్లి మండల పరిధిలోని రైతువేదికల యందు రైతులకు సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సమా వేశంలో రైతులకు ప్రస్తుత యాసంగి వరి పంటలో తీసుకోవాల్సిన సస్య రక్షణ చర్యలు తెలియచేయటం జరిగింది. ప్రస్తుతం వరి పిలక దశ నుండి అక్కడక్కడ ఈనే దశలో ఉంది. ప్రస్తుతం వరిలో కాండం తొలుచుపురుగు గమ నించటం జరిగింది. నివారణకు కార్టొహైడ్రోక్లోరైడ్ 2 గ్రాములు లేదా క్లోరాంట్నిలి ప్రోల్ 0.3 ఎంఎల్/ లీ నిటికి కలిపి పిచికారీ చేయాలి / కార్బోఫ్యూరాన్ 3జిగుళికాలు 10కేజీ / కార్టొహైడ్రోక్లోరైడ్ 4జిగులికలు ఎకరాకు 8కెజి వేసుకోవాలి. ఈ విధంగా రైతు సోదరులంతా తమ



పరిధిలోని వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి వరి పొలంలో తగు నివారణ చర్యలను చేపట్టాలి. కార్యక్రమంలో ఏఈఓ వీరేష్, బాలరాజు, ఉమేష్, మురియు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి పూర్తి సామర్థ్యాలు సాధించేలా చూడాలి - డిఈఓ

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త*



ఈ విద్యా సంవత్సరం చివరి వరకు ప్రతి విద్యార్థి పూర్తి సామర్థ్యాలు సాధించాలని నల్లగొండ జిల్లా విద్యాశాఖ అధికారి బి.భిక్షపతి అన్నారు. శుక్రవారం నార్కట్‌పల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో జరుగుతున్న ప్రాథమిక స్థాయి కాంపెక్స్ సమావేశాలను పరిశీలించి ఉపాధ్యా యులతో మాట్లాడారు.ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని విధిగా నిర్వహించాలని అన్నారు.అనంతరం పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును చూసి సంతృప్తి చెందారు.విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు సూచనలను అందజేశారు.కార్యక్రమంలో మండల విద్యాధికారి కుకుట్ల నర్సింహ్మా, ప్రధానోపాధ్యాయులు డి.రాములు, ఎన్.వెంకటేశం, కాంప్లెక్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహాఅన్నప్రసాద కార్యక్రమం

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త*



నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవాలయంలో దాతల సహకారంతో అమావాస్య సందర్భంగా మహా అన్నప్రసాదం కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రతి నెల నిర్వహించే ఈ కార్యక్రమానికి దాతలనుండి మంచి స్పందని వస్తుందని, అన్నం పరబ్రహ్మ స్వరూపం అని అటువంటి అన్న ప్రసాదాన్ని అందరికీ అందించడం ఎంతో పుణ్యప్రదమైన కార్యక్రమమని ఆలయ నిర్వాహకులు అన్నారు.శుక్రవారం ఉదయం ఆలయంలో పూజాది కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం దాతలు అరునోజు కళమ్మ, సంధ్యారాణి,సతీష్, చొల్లేటి తేజశ్రీ,అశోక్, అదే విధంగా ఆలయ చైర్మన్ చొల్లేటి బ్రహ్మాచారి సుభద్రల పెళ్ళిరోజు సందర్భంగా 6 వేల రూపాయలను కార్యక్రమానికి అందజేయగా ఆలయ కమిటి సభ్యులు కార్యక్రమాన్ని నిర్వహించి దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో పెండోట సోమయ్య, అభివృద్ధి కమిటి సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అమావాస్య సందర్భంగా అన్నప్రసాద వితరణ

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త*




ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో అమావాస్య జాతర సందర్భంగా స్వామి అమ్మవార్లను దర్శించుకోడానికి వచ్చే భక్తులకు ప్రతి నెల నిర్వహించే అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని యల్లారెడ్డిగూడెం శ్రీశ్రీ వాసవి నిత్యాన్నదాన సత్రం మరియు వృద్ధాశ్రమ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో అర్య వైశ్యులే కాకుండా క్షేత్రానికి వచ్చే ప్రతి భక్తునికి ఆకలి తీరుస్తాన్నామని ఇది తమకు ఎంతో ఆనందంగా ఉందని నిర్వాహకులు అన్నారు.కార్యక్రమంలో వాసవి సత్రం నిర్వాహకులు రంగా శేఖర్, దాతలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విశ్వవిద్యాలయంలో క్యాంపస్ ఇంటర్వ్యూలు

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త*

మమాత్మాగింధి విశ్వవిద్యాలయం ప్లేస్‌మె ంట్ సెల్ ఆధ్వర్యంలో శుక్రవారం క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు.నార్కట్‌పల్లి కామినేని ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆండ్ హాస్పిటల్స్, హైద్రాబాదుకు చెందిన హెటిరో డ్రగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలు నిర్వహించిన ఇంటర్వ్యూలలో బిఎస్సీ కెమిస్ట్రీ, ఎంఎస్సీ కెమిస్ట్రీ , భీఫార్మసీ మరియు ఎంబిఏ విభాగాలకు చెందిన 90 మంది విద్యార్థులు పాల్గొనగా వీరిలో 50 మంది విద్యార్థులకు వారి సంస్థలలో ఉద్యోగాలు సాధించారు.కార్యక్రమంలో హెచ్ఆర్‌లు ప్రసాద్, రాంబాబు,రాఘవేందర్, పర్వీన్ తదితరులు పాల్గొని విద్యార్థులను ఎంపిక చేశారు.తమకు ఇటువంటి అవకాశం కల్పించినందుకు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ గోపాల్ రెడ్డికి, ప్లేస్‌మెంట్ సెల్ డైరెక్టర్ డా.వై.ప్రశాంతి ధన్యవాదాలు తెలిపారు.



నల్లగొండ వార్త

# మహాలక్ష్మి పథకం నమోదు పరిశీలించిన జిల్లా కలెక్టర్

**నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల్లో భాగంగా మహాలక్ష్మి పథకం నమోదును నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి గ్రామంలో శు క్రవారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలనలో రూ.500ల గ్యాస్ కనె క్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వినియోగదారులు ప్రభుత్వం నిర్దేశించిన యాప్‌ద్వారా అంగన్‌వాడీ టీచర్లకు, ఆర్పీలకు, ప్రత్యేక అధికారులకు రేషన్‌కార్డు, గ్యాస్ కనెక్షన్ నెంబర్ పంపిణీ సంస్థ వివరాలను తెలిపి సహకరించాలన్నారు. నమోదు సిబ్బంది యాప్‌లో తప్పుడు సమాచారం లేకుండా సమగ్రంగా పకడ్బందీగా నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సురిగి సైదులు,ఎండివో బి.శంకరయ్య, పంచాయితీ కార్యదర్శి రమేష్, ప్రత్యేక అధికారి కె.రాజేశ్వరి, ఏఎన్ఎం



మమత తదితరులు పాల్గొన్నారు.

# రూ.4,15,760 రికవరీ

**మునగాల, ప్రభాతవార్త :**



రూ.4,15,760లను ఫీల్డ్ అసిస్టెంట్‌లను నిధులు రికవరీ చేయనున్నట్లు డీఆర్‌డీఏ డీడీ కిరణ్‌కుమార్, హెచ్‌ఆర్ మేనేజర్ ఎన్.ప్రవీణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన 14వ సామాజిక తనిఖీలలో వారు మాట్లాడుతూ .. మునగాల మండలంలో గత సంవత్సరం రూ.4,39,69,043ల ఉపాధి హామీ పనులు నిర్వహించినట్లు చెప్పారు. వీటిలో వెల్ ఫేమెంట్ రూ.4,13,40,000 చేయగా రూ.15,65,000 మెటీరియల్ కొనుగోలు చేసినట్లు చెప్పారు. ఇందులో మండలం వ్యాప్తంగా నిర్వహించిన పనుల్లో రూ.4,15,760లు అవినీతిపై రికవరీ చేస్తున్నట్లు చెప్పారు. మండలంలో నిర్వహించిన పనుల్లో సామాజిక తనిఖీల ద్వారా వెల్లడైనట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎల్కబిందు నరేందర్‌రెడ్డి, అంబుడ్స్‌మెన్ లచ్చిరాంనాయక్, ఏపీవో అన్సారీ, ఏటీడీ ఎర్రయ్య, ఎంపీడీవో విజయలక్ష్మి, ఏపీవో శైలజ, ఎస్కార్పీ రమేష్, ఈసీ కళ్యాణ్, టెక్నికల్ అసిస్టెంట్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

# ఆయుర్వేదం ప్రాచీన వైద్యం: సూర్యాపేట కలెక్టర్ వెంకట్రావు



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** భారతీయ అయుర్వేద వైద్యం ఎంతో ప్రాచీనమైందని సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఏ.వెంకట్రావు అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణం హౌసింగ్‌బోర్డులో బోధిధర్మ అయుర్వేద వైద్యశాలతో పాటు గోశాలను అయన సందర్శించి మాట్లాడుతూ ఇంగ్లీష్ వైద్యం మనిషి మనుగడను శాసిస్తున్న తరుణంలో ప్రాచీన వనమూలికలతో దీర్ఘకాలిక రోగాలను నయం చేస్తున్న తీరు బాగుందని, వైద్యశాల నిర్వాహకులు పండిట్ శ్రీనివాస్‌గురూజీని అభినందించారు. బోధిధర్మ అయుర్వేద వైద్యశాలలో పక్షవాతం, షుగర్, బిపి తదితర రోగులకు అందిస్తున్న సేవలు గురించి తెలుసుకొని తన బంధువును వైద్యం కోసం ఇక్కడికి తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనం మదన్‌మోహన్, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కృష్ణా జలాల పంపిణీని కెఆర్ఎంబికి అప్పగించడం సిగ్గుచేటు

**మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి**



**నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను ప్రజలు గమనిస్తున్నారని కృష్ణా జలాల పంపిణీ కెఆర్ఎంబికి అప్పగించడం కాంగ్రెస్ ప్రభుత్వం చేతగానితనమని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి క్యాంపుకార్యాలయంలో బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కృష్ణా జలాలపై కేంద్రం పెత్తనంతో ఉమ్మడి నల్లగొండ,రంగారెడ్డి, పాలమూరు జిల్లాలు సాగు తాగునీరు కోసం కేంద్రం అనుమతి కోసం ఎదురు చూడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాని కరువుతో కొట్టుమిట్టాడుతుంటే ఒక్క తడి నీరు కోసం కెసిఆర్ కోదాడ నుండి నాగార్జునసాగర్ వరకు పాదయాత్ర చేశారని, కెసిఆర్ పోరాటానికి తలగ్గిన ప్రభుత్వం ఒక పంట నీరు విడుదల చేసిందని గుర్తు చేశారు. గత పది ఏళ్ళలో సాగునీరు తాగునీరుతో పాటు నాణ్యమైన విద్యుత్ అందించామనితెలంగాణ రాష్ట్రానికి మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి కష్టాలు తెస్తుందన్నారు. ఈనెల 13న నల్లగొండలో నిర్వహించనున్న ఛలో నల్లగొండ బహిరంగ సభను రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ విజయవంతం చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సభ సమన్వయ కర్త రవీందర్‌సింగ్, మున్సిపల్ మాజీ చైర్మన్ మందడిసైదిరెడ్డి, టౌన్ ప్రసిడెంట్ దేవేందర్,మల్లికార్జున్‌రెడ్డి, శరణ్యారెడ్డి, కటికం సత్తయ్యగౌడ్, పిచ్చయ్య, జమాల్ సుధాకర్, యామ దయాకర్, రాంమోహన్, లక్ష్మి మారగోని గణేష్‌గౌడ్, యుగేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఛలో నల్లగొండ పోస్టర్ను ఆవిష్కరించారు.

# తెలంగాణ ప్రజల హక్కుల పరిరక్షణ బిఆర్ఎస్‌తోనే సాధ్యం

**సన్నాహక సమావేశంలో మాజి ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి**

**మర్రిగూడ,9ఫిబ్రవరి,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజల హక్కుల పరిరక్షణ బిఆర్ఎస్‌తోనే సాధ్యం అని మునగోడు నియోజకవర్గ మాజి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు.శుక్రవారం మర్రిగూడ మండల కేంద్రంలోని విజయా గార్డెన్‌లో నియోజకవర్గంలోని వివిద మండలాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణా జలాల ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగిస్తే ప్రజలకు సాగు ,తాగు నీటి కష్టాలతో పాటు కరెంటు కష్టాలు తప్పవన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కెసిఆర్ కేంద్ర బెదిరింపులకు తలొగ్గలేదని కెఆర్ఎంబికి కృష్ణా ప్రాజెక్టులను అప్పగించలేదన్నారు.కాంగ్రెస్ పార్టీ అవగాహన రాహిత్యంతో వ్యవహరించి ప్రజల గొంతు కోస్తుందన్నారు.ప్రజలు నమ్మి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకువస్తే వారిని వమ్ము చేసి సంతకాలు చేసిందన్నారు. కృష్ణా ప్రాజెక్టులను కెఆర్ఎంబికి అప్పగిస్తే మొదటగా నల్లగొండ జిల్లాకే ఎక్కువ ప్రమాదం ఉందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వ చేతగాని తనాన్ని ఎండగట్టి నీటి హక్కులను కాపాడుకునేందుకు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ నల్లగొండ జిల్లాలో తలపెట్టి బహిరంగ సభకు ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు.తెలంగాణ ఉధ్యమం మాదిరిగానే ప్రజల హక్కుల కోసం ఉధ్యమించాల్సిన సమయం వచ్చిందన్నారు.నియోజకవర్గం నుంచి వేలాదిగా



ప్రజలు తరలి వచ్చేలా నాయకులు,కార్యకర్తలు కృషి చేయాలన్నారు. నీళ్ల ,నిధులు, నియామకాలకోసం తెలంగాణ రాష్ట్రంలో మళ్లి పోరాటాలు చేయాల్సిన దుస్థితి కాంగ్రెస్ రేంత్‌రెడ్డి ప్రభుత్వం తీసుకువచ్చిందని దుయ్యబట్టారు.బహిరంగ సభ ఇన్చార్జ్ నందికంటి శ్రీధర్ మాట్లాడుతూ ఈ సభ పార్టీకి సంబందించింది కాదని తెలంగాణ ప్రజల హక్కులను కాపాడుకునేందుకని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్‌పై చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని అన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర కల్లుగీత కార్పోరేషన్ మాజి చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్,మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న, ఎంపిపిలు మెండు మోహన్‌రెడ్డి ,జెడ్పీటిసిలు కర్నాటి వెంకటేశం, పాశం సురేందర్‌రెడ్డి, వివిద మండలాల ఎంపిటిసిలు, మాజి సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే అభివృద్ధి: ఎస్ఐ సతీష్‌వర్మ

**మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**

విద్యతోనే అభివృద్ధి సాధ్యమని మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ గోపతి సతీష్‌వర్మ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలం తుంగపాడ్ పరిధిలోని మోడల్‌స్కూల్‌లో పదో వార్షికోత్సవ వేడుకలను తాజా మాజీ సర్పంచ్ బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి), ఎంపిటిసి సుజాత బాలునాయక్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ ప్రణాళికాయుతంగా చదివి ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు. అనంతరం బోగవెల్లి సునీతజ్ఞాపకార్థం అమె భర్త వెంకటరమణచౌదరి(బాబి) పది, ఇంటర్ విద్యలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు పదివేల చొప్పున నగదు పురస్కారం అందజేశారు. భవిష్యత్‌లో కూడా అందిస్తామన్నారు.ఈ సమావేశంలో ప్రిన్సిపల్ సుజాత, అధ్యాపకులు పోకల వెంకటేశ్వర్లు(పివిటి), బాబ్లానాయక్, శైలజా, కవిత,చంద్రశేఖర్,భాగ్యలక్ష్మి, క్రాంతికిరణ్, అంజయ్య, పిఇటి సుశీల తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 16న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

## ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి పిలుపు




*నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 09, (ప్రభాతవార్త):* కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలు నిరసిస్తూ ఈనెల 16వ తేదిన దేశవ్యాప్తంగా నిర్వహించే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని మగ్గం భవన్‌లో ఏఐటియుసి జిల్లా కమిటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం 10ఏళ్ళ పాలనలో దేశంలో కార్మిక, రైతు, సామాన్య ప్రజలని విస్మరించి బడా పారిశ్రామిక వేత్తల ప్రయోజనం కోసం ఎర్ర తివాచీ వేసి పాలన కొనసాగిస్తుందని ఆరోపించారు. భారత్ వెలిగిపోతుంది అని,ఆత్మనిర్భర్ భారత్, మేకింగ్ ఇండియా వంటి మోసపూరిత నినాదాలు ఇచ్చిన ఏమి వరగలేదని అని ఆరోపించారు. బిజెపి అధికారంలోకి వస్తే 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న హామీ అమలు చెయ్యలేదని,నిరుద్యగము గత 50ఏళ్ళ గరిష్టస్థాయికి చేరింది. శ్రామికుల నిజవేతనం 20శాతం తగ్గిపోతుంది. ఆకలి కేకలుతో అలమటిస్తున్న దేశప్రపంచంలో 125 దేశాల్లో 111వ స్థానంలో భారత్ ఉన్నది. మానవాభివృద్ధిలో 191 దేశాల్లో 132వ స్థానములో భారత్ ఉన్నది అన్నారు. మోడీ ప్రభుత్వం 2.14 లక్షల కోట్ల బ్యాంక్ అప్పులు మాపి చేశారు అని ఆరోపించారు. 2019 నుండి 2022 వరకు 1శాతం ఉన్న బడా వర్తకుల ఆదాయం 30శాతం అభివృద్ధి అయిందని అన్నారు. సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు ఎనిమిదవ కమీషన్ నియమించకుండా జాప్యం చేస్తుందని అన్నారు. ఈ సమావేశంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు నూనె వెంకటస్వామి, ఉపాధ్యక్షులు పానెం వెంకట్రావు, ఎండి సయిద్, సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు, బరిగెల వెంకటేష్, జిల్లా కోశాధికారి దోనకొండ వెంకటేశ్వర్లు, విశ్వనాధుల లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని పివి నరసింహారావు భారతరత్న అవార్డు ప్రకటించడం హర్షనీయం

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నూకల నరసింహరెడ్డి



*నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 09, (ప్రభాతవార్త):* నరేంద్ర మోడీ ప్రభుత్వం 2023 24 సంవత్సరములో దేశంలో ఐదుగురుకి భారతరత్న అవార్డులను ప్రకటించడం హర్షనీయమని బిజెపి కార్య వర్గ సభ్యులు నూకల నరసింహ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతదేశంలో భారతరత్న అవార్డు 1954లో ప్రారంభించారని ఇప్పటి వరకు దేశంలో 53 మందికి ఈ అవార్డులు ఇచ్చారని, చివరగా 2019లో ముగ్గురుకి ఇచ్చారని, 2020 నుండి 23 వరకు ఎవరికి అవార్డులు ప్రకటించలేదని తెలిపారు. దేశ చరిత్రలో ఈ సంవత్సరం ఐదుగురికి భారతరత్న అవార్డు ప్రకటించడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన ఎల్‌కె అద్వాని, బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్, హరిత పితామహుడు ఎంఎస్ స్వామినాథన్,చౌదరి చరణ్ సింగ్, తెలుగు బిడ్డ దేశ ప్రజల కొరకు ఎనలేనిసేవలు అందించిన ఆర్థిక సంస్కరణ పితామహుడు మహ నీయుడు పివి నరసింహారావుకి అవార్డు ప్రకటించి వారి కుటుంబ సభ్యులకు ప్రధానమంత్రి చేతుల మీదుగా భారతరత్న అవార్డును అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి మోర్చా రాష్ట్ర కార్యదర్శి పోతపాక సాంబయ్య, అసెంబ్లీ కన్వీనర్ దాయం భూపాల్‌రెడ్డి, మీడియా ఇంచార్జి ముని కుమార్, పాశం శ్రీనివాస్‌రెడ్డి, బిజెవైఎం నాయకులు మేకల అనిల్‌కుమార్, శాంతిస్వరూప్ తదితరులు పాల్గొన్నారు.




# శివ స్వాముల దీక్షా శిబిరానికి మైక్‌సెట్ అందజేత

*చౌటుప్పల్, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త)*



చౌటుప్పల్ పట్టణంలో శివ దీక్షా పరులు ఏర్పాటు చేసుకున్న దీక్షా శిబిరానికి చౌటుప్పల్‌కు చెందిన గుజ్జుల రవీందర్‌రెడ్డి-సరిత దంపతులు సమకూర్చిన మైక్ సెట్‌ను శుక్రవారం శివ దీక్షా భక్తులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివ దీక్షా భక్తులకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా మైక్‌సెట్ దాత రవీందర్‌రెడ్డి-సరిత దంపతులను శివ భక్తులు అభినందించారు. అదే విధంగా శివ దీక్షా శిబిరంలో శివ స్వాములకు ఊదరి హరిత-వెంకటేశం దంపతులు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివ స్వాములు కుక్కల నర్సింహా, వీరమల్ల యాదయ్య, బండి స్వామి, దోటి రమేష్, మధు, సదానందం, శ్రీశైలం, జింక వెంకటేశం, రవితేజ, సుర్వి నర్సింహా, నర్సింహా, గజేంద్ర, ఇట్టగోని విగ్నేష్, అర్చకులు సంతోష్‌కుమార్, శివ స్వాములు తదితరులున్నారు.

# అభయాంజనేయ స్వామి ఏకాశీల ఘనంగా జలాధివాసం



*నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 09, (ప్రభాతవార్త):* నల్లగొండ పట్టణంలోని పాతబస్తీ హనుమాన్ నగర్ శ్రీశ్రీశ్రీ అభ యాంజనేయ స్వామి దేవస్థానంలో గర్భ గుడిలో 18 అడుగుల అభయాంజనేయ స్వామి ఏకశిలా విగ్రహం ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అఖండ దీపారాధన దేవ స్వస్తి, మూల మంత్ర అనుష్టానం, ప్రారంభం రామం ఆంజనేయం రుద్రం సుందరాకాండ, వేద పారాయణ, సూర్య నమస్కారాలు, యాగశాల ప్రవేశం, కుండ సంస్కారం అంకురార్పణ నాంది, సాయంకాలం జలాధివాసం పూజా కార్య క్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. సాయంకాలం జరిగిన కార్యక్రమంలో ప్రధాన దేవత హోమాలు,వాస్తు పర్యాగ్ని కిరణం, వాస్తు యోగిని నవగ్రహ క్షేత్రపాలక, చండి హోమం, మూల మంత్ర హోమాలు, జాలాధివాసం క్షీరాదివాసం, పంచాంగవ్యాధివాసం, నీరాజన మంత్రపుష్పాలు, చతుర్వేద స్వస్తి,తీర్థ ప్రసాదములు కార్యక్రమాలు నిర్వహించారు. జలాధివాసం కార్యక్రమంలో పట్టణంలోని భక్తులు తమ ఇంటి వద్ద నుండి తీసుకొచ్చినటువంటి నీరు పంచామృతంతో వారి స్వహస్తాలతో జలాధివాసం కార్యక్రమంలో పట్టణంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈనెల 10వ తేది ఉదయం పేద స్వస్తి మూలమంత్ర అనుష్టానం రామం ఆంజనేయం లక్ష్మినారాయణ సుదర్శన నరసింహమాన్యుసూక్త హోమాలు, మహాస్నపం, రుద్రహోమం, మృత్యుంజయ హోమం, నవగ్రహ హోమం, సాయంత్రం దాన్యాదివాసము పుష్పాదివాసం శయ్యాదివాసము, చతుర్వేద స్వస్తి నీరాజన మంత్ర పుష్పాలు, అనంతరం మాస్టర్ తోగోటి రమేష్ చారి, బృందంచేకోలాట ప్రదర్శన అనంతరం 6 గంటల డాక్టర్ కాకునూరి సూర్యానారాయణ మూర్తి, అధ్యాత్మిక ప్రవచనం ఉంటుందని పట్టణ ప్రజలు అధికసంఖ్యలో పాల్గొనాలని దేవాలయ ప్రధాన కార్యదర్శి బండారు ప్రసాద్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ శాశ్వత అధ్యక్షులు లక్ష్మణరావు, అధ్యక్షులు బైరగోని రాజయ్య, అధ్యక్షులు వీరెల్లి చంద్రశేఖర్‌రెడ్డి, ఇటికాల కృష్ణయ్య, ప్రధానికార్యదర్శి బండారు ప్రసాద్, గౌరవ సలహాదారులు కంది సూర్యనారాయణ, గార్లపాటి వెంకటయ్య, నన్నూరి రామ్‌రెడ్డి, కోశాధికారి చింత హరి ప్రసాద్, ఐబిసి చైర్మన్ ఏమారిబాస్కర్, కార్యదర్శులు గుండెబోయిన వెంకటేశ్వర్లు,బొడ్డుపల్లి సతీష్ సిరిబిల్ల యాదగిరి, గుండెబోయిన మల్లయ్య, కౌన్సిలర్లు, దేవాలయ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్ గోడపత్రిక ఆవిష్కరణ

*మునగాల (ప్రభాతవార్త):* కేంద్రం బీజేపీ కార్పొరేట్ మత్తత విధానాలను తిరస్కరిస్తూ ప్రతిఘటనకు పూరుకోవాలని, బీజేపీ ప్రభుత్వం అధికారులకు వచ్చి పది సంవత్సరాలు పూర్తయిన రైతాంగ కార్మిక వ్యవసాయ కూలీల సామాన్య ప్రజల సమస్యలను పరిష్కరించ లేదని జాయింట్ ప్లాట్ఫారం ఆఫ్ ట్రేడ్ యూనియన్స్, ఐఎన్‌టియుసి నియోజకవర్గ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి రాఘవరెడ్డి, సిఐటియు మండల కన్వీనర్ బచ్చలకూర స్వరాజ్యం ఆధ్వర్యంలో



శుక్రవారం గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి మండల అధ్యక్షులు పచ్చిపాల శ్రీనివాస్ యాదవ్, జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్ చారి, ఏఐటీయూసీ మండల ఉపాధ్యక్షులు డి.కరుణాకర్, సిఐటియు నాయకులు మొరం సాలయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు గడ్డం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచాన్ని ఐక్యం చేసే గిరిజనులు కోయలు - నర్రా

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త)*



ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను జరుపుతూ ప్రపంచాన్ని ఐక్యం చేసిన ఘనత కోయ గిరిజనులదని ఉస్మానియా యునివర్సిటీ రిసెర్చ్ స్కాలర్ నర్రా ప్రవీణ్ రెడ్డి పరిశోధనాత్మకంగా అన్నారు.తెలుగు జానపద సాహిత్య పరిషత్తు మరియు దాక్షిణాత్య జానపద విజ్ఞాన సంస్థ సంయుక్తంగా నిర్వహించిన "జానపద విజ్ఞానం-పరిరక్షణ-చర్చా" అనే అంశంపై పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో నిర్వహించిన రెండు రోజుల సదస్సులో వారి వారి రంగాలలో నిష్ణాతులతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు.కోయ గిరిజన పండుగలు-సాంస్కృతిక విశేషాలు పై పత్ర సమర్పణ చేసిన అనంతరం మాట్లాడుతూ కోయ గిరిజనుల పండుగల్లో వైవిధ్యత ఉందని, ఏపి,తెలంగాణ, మధ్యప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాల్లో నివసిస్తున్న వీరు గోండు, తెలుగు భాషలు మాట్లాడుతున్నారని అన్నారు.కార్యక్రమంలో రిజిస్ట్రార్ భట్టు రమేష్, తెలంగాణ సారస్వత పరిషత్ అధ్యక్షుడు ఎల్లూరి శివారెడ్డి, డా॥కసిరెడ్డి వెంకట్ రెడ్డి, డా॥బిట్టు వెంకటేశ్వర్లు, చిగిచర్ల కృష్ణారెడ్డి, డా॥కె.శ్యామల, డా॥జ్యోతి ,అవార్య పులికొండ సబ్బాచారి, డా॥భక్తవత్సల రెడ్డి, సి.హెచ్ వసుంధర, పగడాల చంద్రశేఖర్, ప్రొ॥సూర్యా ధనంజయ తదితర జానపద శాస్త్రవేత్తలు పాల్గొని ఆయనను అభినందించారు.

# అనుసంధానం ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

## -మిర్యాలగూడ ఏడిఈ రవికుమార్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న ఆరు గ్యారెంటీలలో భాగంగా గృహజ్యోతి పథకంలో 200 యూనిట్లకు ఉచిత విద్యుత్ పొందే గృహ వినియోగదారులందరూ విధిగా తమ సర్వీస్ నెంబర్‌కు మొబైల్ నెంబర్, ఆధార్ లింక్ చేసుకోవాలని మిర్యాలగూడ ఏడిఈ కోడిరెక్క రవికుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని అశోక్‌నగర్‌లో మీటర్‌రీడింగ్ ప్రక్రియను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలో 73వేల గృహ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయని, వాటిని ఈనెల 12లోగా అనుసంధానం చేసే ప్రక్రియలో 54మంది సిబ్బంది పనిచేస్తున్నారన్నారు. మీటర్ రీడింగ్‌కు వచ్చే సిబ్బందికి తమ ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, మొబైల్ నెంబర్ ఇచ్చి సహకరించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇప్పటి వరకు 35శాతం అనుసంధాన ప్రక్రియ పూర్తయిందని, మిగిలిన వాటిని సిబ్బంది, పారదర్శకంగా యుద్ధప్రాతిపదికన నిర్ణీత సమయంలోగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట ఏఇలు వెంకటేశ్వర్లు, కందిమళ్ల వెంకట్‌రెడ్డి, లైన్‌మెన్లు, సిబ్బందిలున్నారు.



# లబ్దిదారుల వివరాలు పారదర్శకంగా త్వరగా పూర్తి చేయాలి

## .ఆర్‌డివో బి చెన్నయ్య

త్రిపురారం,9ఫిబ్రవరి,ప్రభాతవార్త:

ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా ప్రభుత్వం ప్రస్తుతం అమలు చేయనున్న మహాలక్ష్మి,గృహజ్యోతి పథకాలకు దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల వివరాల నమోదు పారదర్శకంగా త్వరగా పూర్తి చేయాలని మిర్యాలగూడ ఆర్‌డివో బి. చెన్నయ్య అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారులు,పంచాయతీ కార్యదర్శులతో సాగర్ నియోజకవర్గ ప్రత్యేక అధికారి రాజ్ కుమార్‌తో కలిసి ప్రత్యేక యాప్ నమోదులపై సమీక్షించారు. రెండు గ్యారెంటీల అమలులో భాగంగా ప్రజా పాలనలో అందిన దరఖాస్తులలోని సమాచారాన్ని ప్రత్యేక యాప్‌లో నమోదు చేయాలన్నారు. అవసరమైతే అదనపు లాగిన్‌లను తీసుకొని యుద్ధ ప్రాతిపదికన సత్వరమే సమగ్ర సమాచారంతో పూర్తి చేయాలన్నారు.మహాలక్ష్మి పథకం కింద రూ.500 లకే గ్యాస్ సరఫరాలో ప్రజా పాలనలో స్వీకరించిన దరఖాస్తులలో అస్పష్టమైన ,అసంపూర్తి సమాచారం ఉందని, గ్యాస్ కంపెనీ ఏజెన్సీలవారిగా లబ్దిదారుల వివరాలను యాప్‌లో నమోదు చేయాలన్నారు. అదేవిధంగా గృహజ్యోతి పథకంలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కొరకు విద్యుత్ శాఖ సిబ్బందికి సర్వీస్ నెంబర్‌వారిగా వినియోగదారుడు ఆధార్,రేషన్ కార్డు, మొబైల్ నెంబర్ తదితర వివరాలను అందజేయాలన్నారు.కార్యక్రమంలో తహసీల్దార్ గాజుల ప్రమీల,ఎంపిడివో ఆర్.అలివేలు మంగమ్మ,నాయబ్ తహసీల్దార్ గారె సైదులు, ఎంపిడివో ధూపాటి భిక్షం రాజు, పంచాయతీ కార్యదర్శులు,తదితరులు ఉన్నారు.



# డ్రైవర్లు జాగ్రత్తలు పాటించి రోడ్డు ప్రమాదాలు నివారించాలి

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

డ్రైవర్లు వాహనాలు నడిపేటపుడు సరైన జాగ్రత్తలు తీసుకొని రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించాలని జిల్లా అదనపు ఎస్పి ఎం.నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం 35వ జాతీయ రహదారుల భద్రతా వారోత్సవాల సందర్భంగా పట్టణంలోని పిఎస్‌టి లారీ ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయంలో అందరు లారీ డ్రైవర్లతో రోడ్డు భద్రత సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడుతూ వాహనాలు నడిపే లారీ డ్రైవర్లు ఏమరుపాటుగా ఉంటే రోడ్లమీద అనేక ప్రమాదాలు జరిగి ప్రాణహాని జరిగే అవకాశం ఉందన్నారు. మద్యం, ఇతర మత్తు పదార్థాలకు లారీ డ్రైవర్లు దూరంగా ఉండాలని కోరారు. ప్రతి డ్రైవర్ విధిగా లైసెన్స్ కలిగి ఉండాలని వృత్తిలో నిబద్ధత పాటించడంతోపాటు బాధ్యతలు తెలుసుకోవాలన్నారు. ఈ సందర్భంగా డ్రైవర్లకు పలు సూచనలుచేయడంతోపాటు ట్రాఫిక్ అంశాలను వివరించారు. ఈ కార్యక్రమ ంలో కోదాడ డిఎస్‌పి ప్రకాశ్, హుజూర్‌నగర్ సిఐ రామలింగారెడ్డి, హుజూర్‌నగర్ ఎస్ఐ, పోలీస్ సిబ్బంది, 100మంది పైగా డ్రైవర్లు పాల్గొన్నారు.



# పున్నంరాజు సిపిఎం పార్టీకి చేసిన కృషి మరువలేనిది

## - సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్

హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ప్రజా పోరాటాల ముద్దుబిడ్డ కోలాహలం పున్నంరాజు సిపిఎం పార్టీకి చేసిన సేవలు మరువలేనివని సిపిఎం పార్టీ మండల కార్య దర్శి పోసనబోయిన హుస్సేన్ అన్నారు. శుక్రవారం మండలపరిధిలోని శ్రీనివాసపురం గ్రామంలో దివంగత కామ్రేడ్ కోలాహలం పున్నంరాజు 36వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించి మాట్లాడుతూ మఠంపల్లి, హుజూర్‌నగర్ ప్రాంతంలో భూమికోసం, భుక్తి కోసం ఆయన చేసిన పోరాటాలు ఈ ప్రాంత ప్రజలు ఎప్పుడు మరువరన్నారు. యాతవాకిళ్ల గ్రామంలో పార్టీని రక్షించడంలో పున్నంరాజు నిర్వహించిన కృషి గొప్పదన్నారు. శత్రువుల దాడుల్లో వీరమరణం పొందారని, వారి ఆశయాలు సాధించేంత వరకు పోరాటాలు చేస్తామని అన్నారు. అమర వీరులు చేసిన త్యాగాలు, బలిదానాలు నేటి యువత ఆదర్శంగా తీసుకొని సిపిఎం పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కమిటి సభ్యులు తంగెళ్ల వెంకటచంద్ర, శాఖ కార్యదర్శిమాదారి నర్సింహాచారి, శాఖ సభ్యులు తంగెళ్ల గోపరాజు, వెంగళరెడ్డి నారాయణరెడ్డి, వెంకటేశ్వర్లు, పారుపల్లి శ్రీను, కట్ట చినగోపాల్‌రావు, కుక్కడపు స్వామి,శాఖమూరి శశికళ, పోలెబోయిన సురేష్, సైదమ్మ, వెంకటమ్మ, బిందు, చిట్టెమ్మ, బొల్లేపల్లి సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.



# మిర్యాలగూడ వార్త

# చెరువు నీరు వృధా

నూతనకల్,9ఫిబ్రవరి,ప్రభాతవార్త:



మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామానికి చెందిన రామ సముద్రం చెరువు నీటిని గుర్తు తెలియని వ్యక్తులు గత రెండు రోజుల నుండి తూము తెరవడంతో నీరు వృధా అవుతుంది. దీనితో భూగర్భ జలాలు అడుగంటి పోతాయని , పంటలకు సరిపడా నీరు అందక ఇబ్బందులు పడాల్సివస్తుందని సమీప రైతులు ఆందోళన చెందుతున్నారు. సంబందిత అధికారులు వెంటనే తూమును మూయించి చెరువు నీటి వృధాను అరికట్టాలని పలువురు రైతులు అధికారులను కోరుతున్నారు.

# దేవాలయ ధర్మకర్తల కొరకు 18వ తేదిలోపు దరఖాస్తులు ఇవ్వాలి

మేళ్లచెరువు ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

మండలంలోని రేవూరు శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో కార్యనిర్వాహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో గల శ్రీవేణుగోపాలస్వామి, శ్రీసిద్దలింగేశ్వరస్వామి, శ్రీఆంజనేయసా ్వమి, శ్రీరంగస్వామి దేవాలయాలకు భక్తి శ్రద్దకలవారు, ధర్మకర్తల బాధ్యతలను ఆశించేవారు ఈ నె ల 18వ తేదీలోపు దేవాదాయ ధర్మాదాయశాఖ నల్లగొండ కార్యాలయంలో తమ దరఖాస్తులు అందజేయాలని తెలిపారు. పవిత్రమైన దేవాలయాలకు ధర్మకర్తల బాధ్యతలను సక్రమంగా నిర్వహించగలిగేవారు వెంటనే దరఖాస్తులు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు, అర్చకులు, భక్తులు పాల్గొ న్నారు.

# హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమించబడినందున హర్షం వ్యక్తం చేసినా మిత్రులు

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



హైకోర్టు ప్రముఖ న్యాయవాది, హుజూర్‌నగర్ ప్రాంతనివాసి, మా చిరకాల మిత్రులు, హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమించబడినందున పల్లె నాగేశ్వరరావును ఐఎన్‌టియుసి రాష్ట్ర నాయకులు ఎరగాని నాగన్నగౌడ్, ఆయన మిత్రబృందం హైద్రాబాద్ కోర్టులో కలిసి నాగేశ్వరరావును శాలువా, పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఐఎన్‌టియుసి రాష్ట్ర నాయకులు ఎరగాని నాగన్నగౌడ్ మాట్లాడుతూ చిన్ననాటి స్నేహితుడు, హుజూర్‌నగర్ ప్రాంతవాసి హైకోర్టు పబ్ ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమించబడటం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్య క్రమంలో చంద్రశేఖర్, వి.విజయ్‌కుమార్‌యాదవ్, ఎండి.షరీఫ్‌బాయ్, అడ్వకేట్ తదితరులు పాల్గొన్నారు.

# మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

**రాజాపేట, ప్రభాతవార్త :**

రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం వద్ద శుక్రవారం అమావాస్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అందుకోసం ప్రత్యేకమైన టెంట్లను ఏర్పాటు చేశారు. 500కి మందికి పైగా అన్నదానంలో పాల్గొని అభినందించారు. మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మొదటగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ప్రతిష్ట మూర్తులకు ప్రత్యేక పూజలు చేయగా తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పొద్దుటూరి మహేష్, నంగునూరి రాజా, మార్త సంతోష్ కుమార్, పులిగిల్ల శ్రీనివాసులు, పుసునాల గోవింద్, పుసునాల సాయికుమార్, గుడాల శేఖర్, శశి కుమార్; ఇమ్మడి శ్రీనివాసులు, పారుపల్లి సత్యనారాయణ, నంగునూరి కృష్ణమూర్తి, బెజుగం శ్రీనివాసులు, యువజన సంఘం మండల శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది సంతోష్ కుమార్, బెజుగం సత్యనారాయణ, మార్ధ జగదీష్, ఉప్పల శ్రీనివాసులు, బెజుగం చంద్రశేఖర్, మండల శాఖ కోశాధికారి గంగిశెట్టి రాజు, నంగునూరి సోమయ్య, పుల్లూరు శ్రీను, బుడుమ సత్యనారాయణ, బెజగం నాగభూషణం, ఇమ్మడి నర్సిములు, రాజపేట



మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు. ప్రతి నెల అమావాస్య అన్నదాన కార్యక్రమం చేపట్టడం సంతోషంగా ఉందని పాల్గొన్న పలువురు అభినందించారు. పెద్దల జ్ఞాపకార్థం అన్నదానం చేయడం ఎంతో పుణ్యకార్యమని అన్నారు. అన్నదాన కార్యక్రమంలో పుల్లూరు అనంతలక్ష్మి ఫౌండేషన్, పుల్లూరు నాగభూషణంల జ్ఞాపకార్థం వారి చిన్న కుమారుడు పుల్లూరు ఉపేందర్ సూర్య కళ దంపతులు అవసరమైన బియ్యం అందించడం పట్ల పలువురు అభినందించారు.




# వెంకేపల్లి గ్రామానికి ఆర్టీసి బస్సును పునరుద్ధరించండి

### ...ములకలపల్లి రాములు

**నూతనకల్,9ఫిబ్రవరి,ప్రభాతవార్త:**

మండలంలోని వెంకేపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం లేక ప్రజలు,మహిళలు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవతున్నారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు అన్నారు. ఆర్టీసి అధికారులు వెంటనే స్పందించి బస్సును పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. శుక్రవారం గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వం క్యాంపియన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులకు గ్రామాలలో పనులు లేక ఇతర ప్రాంతాలకు వలసలు పోతున్నారని వారు ఆవేధన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని ఉపాధిహామి చట్టం ద్వారా పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీలకు వేసవిలో రోజుకు 600ల రూపాయల వేతనం చెల్లించాలని, పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను వెంటనే అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు జానయ్య, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి, జిల్లా కమిటి సభ్యులు ఆరె రామకృష్ణారెడ్డి, సంఘం నాయకురాలు జంపాల స్వరాజ్యం,రైతు సంఘం నాయకులు తణుకునూరి ఉప్పలయ్య, బత్తుల జనార్ధన్, దూదిగం ఎల్లయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కల్లేపల్లి భాస్కర్, రామ్మూర్తి, ఉబ్బని వీరయ్య, అంజేపల్లి లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజ్ తరలించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



మెడికల్ కాలేజ్ తరలించడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భానోతు భాస్కర్ నాయక్ అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్శ్రీస్ ప్రభుత్వంలో మంజూరైన కాలేజీను యాదాద్రిలోనే నిర్వహించాలని, వెనకబడిన ప్రాంతం నుండి విద్యార్థులకు మెడికల్ విద్య చదివించి డాక్టర్లుగా చూడాలని గత ప్రభుత్వం చేస్తుంటే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి నియోజకవర్గానికి ఈ మెడికల్ కాలేజీని తరలించకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాంత ప్రజల కోసం నిరుద్యోగుల కోసం మంచి విద్యను అందించి డాక్టర్లు చేయాలన్న కృషితో గత ప్రభుత్వం చేస్తుంటే ఈ ప్రభుత్వం ఈ ర్రపాంత వాసులను నిరుద్యోగులుగా ఉంచాలని చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ నల్ల శ్రీకాంత్, దత్తాయపల్లి ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, తిరుమలాపూర్ మాజీ సర్పంచ్ నాంసాని సత్యనారాయణ, నాయకులు బంగారు ఆచారి పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలి

**తుర్కపల్లి ప్రభాతవార్త:**




దేశవ్యాప్త కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్ అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని పెద్దమ్మ గుడి వద్ద సిఐటియు మండల జనరల్ బాడీ సమావేశాన్ని సిఐటియు మండల కన్వీనర్ తూటి వెంకటేశం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలుగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశంలో అనుసరిస్తున్న ఆర్థిక మతతత్వ విధానాల ఫలితంగా ప్రజల జీవనాధాయం పడిపోయి పేదల సంఖ్య పెరిగిపోతుంది. ఆక్స్ఫాం నివేదిక ప్రకారం దేశంలో 80 కోట్ల మంది దారిద్ర రేఖకు దిగువన మగ్గిపోతున్నారని, 2024 ఏప్రిల్‌లో రాబోతున్న పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం తిరిగి రాయితీలను ప్రకటిస్తూ ప్రజలను మోసం చేసే ప్రయత్నాలు కొనసాగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు కొక్కొండ లింగయ్య, సిఐటియు నాయకులు గడ్డమీది నరసింహ, పెయింటర్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శిలు మేడిపల్లి రాజు, సంతోష్ గౌడ్, కోశాధికారి శ్రీశైలం, సిఐటియు నాయకులు శ్రీనివాస్, ఇన్స్నేస్ నరేష్, భారత్ మనీ, హుస్సేన్ బాబు, టి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐఎంకెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు కోటేశ్వర్‌రావు


**నూతనకల్,9ఫిబ్రవరి,ప్రభాతవార్త:**




కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న రైతు కార్మిక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 16న దేశవ్యాప్తంగా చేపట్టిన గ్రామీణ భారత్ బందును విజయవంతం చేయాలని ఏఐఎంకెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు కోటేశ్వర్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గుణగంటి సత్యనారాయణ విజ్ఞాన కేంద్రంలో ఏఐఎంకెఎంఎస్,ఐఎఫ్‌టియు జిల్లా కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రీతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ప్రకటించినా, పేదలు తదితరుల బ్యాంకు ఖాతాలలో రూ.15 లక్షలు జమ చేస్తున్నప్పటికీ దశాబ్ద కాలంగా సాగుతున్న బిజెపి ప్రభుత్వ పాలనలో ప్రజల ప్రాథమిక సమస్యలు పరిష్కరించకపోగా ఇచ్చిన వాగ్దానాలకు ద్రోహం చేస్తుందని ఆరోపించారు.గత పదేళ్లలో అచ్చేదిన్, మెరుస్తున్న భారత దేశం, అనే చర్చ వాస్తవాల వెలుగులో జోక్‌గా మారిందని అన్నారు. శ్రామిక ప్రజల వేతనాలు 20శాతం పడిపోయాయని, ధరల పెరుగుదల అధికంగా ఉందన్నారు.కార్మిక వేతనాలు తగ్గించే సాధనంగా ప్రైవేట్ ప్రభుత్వ రంగాలలో కాంట్రాక్ట్, ఐట్‌సోర్సింగ్ ఉద్యోగాలు చేయడం ఆనవాయితిగా మారిందన్నారు.బిజెపి ప్రభుత్వ కార్పోరేట్ అనుకూల,ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకండా కార్మికవర్గం ఒకే గొంతుకతో లేవాలని ఇందులో భాగంగా ఈ నెల 16న పారిశ్రామిక సమ్మెను విజయవంతం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎంకెఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి డేవిడ్ కుమార్, జిల్లా అధ్యక్షులు పోటు లక్ష్మయ్య, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కామల్ల నవీన్, గంట నాగయ్య, కునుకుంట్ల సైదులు, పెద్దింటి రంగారెడినడ, నాగేశ్వర్‌రావు, దేశోజు మధు, దశరథ, మైబెల్లి, శివ, శ్రీను, నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రాజాపేటలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కాంగ్రెస్ నాయకుల వినతి

**రాజాపేట, ప్రభాతవార్త :**



ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు తెలంగాణ ప్రభుత్వ సలహాదారు కమిటీ మెంబర్‌గా నియమితులైన సందర్భంగా శుక్రవారం కలిసిన రాజాపేట కాంగ్రెస్ నాయకులు సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు. రాజాపేట మండల సమస్యల గురించి వివరిస్తూ అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించాలని వివరాలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేడిశెట్టి సురేష్, మాజీ సర్పంచి అంకతి బాలయ్య, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ గౌటే లక్ష్మణ్, మాజీ జెడ్పిటిసి నాకిర్తి రాజిరెడ్డి, అంకతి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం చేసిన సామాజికవేత్త జెల్ల పరమేష్

**రాజాపేట, ప్రభాతవార్త :**

రాజాపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన సామాజికవేత్త జెల్ల పరమేష్ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వలిగొండ మండలం రెడ్ల రేపాక గ్రామానికి చెందిన బందారపు నవీన్‌కు రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా వలిగొండ రాజాపేట మండల నాయకులు పరమేష్‌ను అభినందించారు.

# పొట్టిమర్రి నుండి ఉచిత ఆటో సర్వీసు ఏర్పాటు

**రాజాపేట, ప్రభాతవార్త :**

రాజాపేట మండలం చల్లూరు సమీపంలోని యాదాద్రి మేడారం చల్లూరు జాతరకు వచ్చే భక్తులకు పొట్టిమర్రి నుండి ఉచిత ఆటో సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు జాతర నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం వారు వివరాలు తెలుపుతూ ఈనెల 21వ తేదీన సారలమ్మ గద్దపైకి ఊరేగింపుగా రానుందని, 22వ తేదీన సమ్మక్క గద్దపైకి రానుందని, 23వ తేదీ మొక్కులు, 24వ తేదీ అమ్మవార్ల వన ప్రవేశంతో జాతర ముగుస్తుందని తెలిపారు. భక్తులకు అన్ని సదుపాయాలు కల్పిస్తున్నట్లు, ఎలాంటి టికెట్లు లేకుండానే ఉచితంగా అమ్మవార్ల దర్శనం కల్పిస్తున్నట్లు వారు చెప్పారు. జాతరలో పాల్గొని అమ్మవార్ల ఆశీస్సులు పొందాలని భక్తులను కోరారు.

# సాగు నీటి కాలువలను పరిశీలించిన కాంగ్రెస్ నేతలు

గుండాల (ప్రభాతవార్త):
సాగు నీరు వనరులను అందించాల్సిన కాలువలు పిచ్చి మొక్కలతో నిండిపోయి ఉన్నాయని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్ అన్నారు. గురువారం ఆయన మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నవాబ్ పేట రిజర్వాయర్ నుంచి గుండాల మండలానికి సాగునీటిని అందించాల్సిన కాలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంట పొలాలు చిరు పొట్ట దశకు చేరుకుంటున్నాయని, సాగునీటి వనరులు లేక పంటలు ఎండిపోయే ప్రమాదం నెలకొనడంతో వ్యవసాయ రైతాంగం తీవ్ర గందరగోళానికి గురవుతుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించేందుకు స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దృష్టికి తీసుకుపోయి అందుకు అవసరమైన నిధులు మంజూరు చేసేలా కృషి చేస్తామన్నారు. మండలానికి సాగునీరు రావడానికి కావలసిన వనరులపై సమగ్ర ప్రణాళిక రూపొందించి స్థానిక ఎమ్మెల్యేకు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఏలూరు రామ్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ లింగాల బిక్షం, నాయకులు ఉట్ల బిక్షం, కెమిడి రవికుమార్, జోగు శ్రీశైలం, ఇమ్మడి దశరధ, లక్ష్మయ్య, మద్దెపురం పరశురాములు, ఇట్టబోయిన రాములు, అత్తి సత్తయ్య, దొడ్డబోయిన నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ కూలీలకు కనీసవేతనం రూ.800 ఇవ్వాలి -వ్యకాస

భూదాన్ పోచంపల్లి (ప్రభాతవార్త):
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యవసాయ కూలీల, రైతుల, కార్మికుల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 16న దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రామీణ బంద్, సమ్మెను కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పోచంపల్లి మండలం భీమన్ పల్లి గ్రామంలో ఉపాధి హామీ కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కల్కూరి బిక్షపతి మాట్లాడుతూ.. ప్రభుత్వం పని ప్రదేశాల్లో మౌలిక వసతులు కల్పించి, సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి, రోజు కూలి రూ.800 ఇవ్వాలని, పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మంచాల మధు, బూరుగు బిక్షపతి, గూని మల్లేష్, సునీత, పులమ్మ, కమలమ్మ, మంజుల, హేమలత తదితరులు పాల్గొన్నారు



# ప్రజాపాలన దరఖాస్తుదారుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుంది

వలిగొండ (ప్రభాతవార్త):
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మహాలక్ష్మి పథకం లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. శుక్రవారం సానిటేషన్(పారిశుధ్య) కార్యక్రమంలో జరుగుతున్న పనుల సాధారణ తనిఖీలు చేపట్టడం జరిగింది. మండలంలని రెడ్లరేపాక, టెకులసోమారం, పహిల్వాన్‌పురం గ్రామాలలో పర్యటించి మాట్లాడుతూ.. పరిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించడం జరుగుతుంది. సర్పంచ్ల పదవీకాలం ముగియడంతో జిల్లాలోని 42 గ్రామాలకు స్పెషల్ ఆఫీసర్లను వివిధ శాఖల నుండి నియమించడం జరిగింది. ప్రజాపాలన కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా 84వేల మంది దరఖాస్తు చేసుకోగా 60 శాతం డాటా కలెక్ట్ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీ లెంకల గీతారెడ్డి, స్పెషల్ ఆఫీసర్ ఐబీ ఏఈ శిరీష, పంచాయతీ కార్యదర్శులు జలందర్, శ్రీనివాస్, సాయి, ఏపీఓ పరుషరాం తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

వలిగొండ (ప్రభాతవార్త):
ఫ్రెండ్స్ స్టోర్స్, కల్చరల్ అసోసియేషన్ ఎఫ్ఎస్సీఏ వలిగొండ ఆధ్వర్యంలో నిర్వహించబోయే ఉచిత కంటి వైద్య శిబిరంకు సంబంధించిన కరపత్రాన్ని శుక్రవారం స్థానిక శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు. ఆదివారం ఉదయం 10 గంటలకు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించనున్నారు. ఆనంద్ ఐ ఇనిస్టిట్యూట్ హబ్సిగూడ వారిచే ఉచిత కంటిపరీక్షలు, రోగులకు అవసరమైన మందులు ఉచితంగా ఇవ్వబడుతాయని, తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి, ప్రభుత్వ ఉద్యోగులకు కంటి ఆపరేషన్లు ఉచితంగా చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోం చేసుకోవలసిందిగా ఎఫ్ఎస్సీఏ అధ్యక్షులు కొండూరు బాలరాజు కోరారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు సుంకోజు భాస్కర్, ఐటిపాముల ప్రభాకర్, కొండూరు భాస్కర్, కాసుల వెంకన్న, యానాల సత్యనారాయణ రెడ్డి, కీర్తి రమేష్, ఎల్లంకి మురళి తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం ప్రవేశపెడుతున్న బడ్జెట్‌లో దివ్యాంగులకు అధిక నిధులు కేటాయించాలి

వలిగొండ (ప్రభాతవార్త):
కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగులకు ఇచ్చిన అన్ని హామీలు అమలు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షులు సురుపంగ ప్రకాష్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని లోతుకుంట గ్రామంలో బి.పార్వతి అధ్యక్షతన జరిగిన గ్రామ మహాసభలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన దివ్యాంగులకు రూ.6వేలు పెన్షన్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ తదితర హామీలన్నీ వెంటనే నెరవేర్చాలని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో లోతుకుంట గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా పాక పెంటయ్య, అధ్యక్షులుగా చిలకమారి వీరాచారి, ఉపాధ్యక్షులుగా వల్లపు లింగయ్య, ప్రధాన కార్యదర్శిగా శీల శ్రావణి, సహాయ కార్యదర్శులుగా పాక రాజమణి, మిగతా కమిటీ సభ్యులు ఎన్నికైనట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాక యాదయ్య, పాక ఐలయ్య, రాచకొండ అంజయ్య, పాత లింగస్వామి, పాక అందాలు తదితరులు పాల్గొన్నారు.



## యాదాద్రి భువనగిరి వార్త

# ఎగ్గిడి శ్రీశైలంకు ఘనంగా సన్మానం

ఆలేరు (ప్రభాతవార్త):



ఆలేరు నగర పురపాలక సంఘం 8వ వార్డు చెందిన టీపీసీసీ ఓబీసీ మెంబర్ ఎగ్గిడి శ్రీశైలంకు ఇటీవల ఆలేరు నూతన కురుమ సంఘం అధ్యక్షులుగా ఎగ్గిడి శ్రీశైలం బాధ్యతలు స్వీకరించడంతో ఈ విషయాన్ని తెలుసుకుని ఆలేరు మాజీ సర్పంచ్ ఆకవరం మోహన్ ఆధ్వర్యంలో శుక్రవారం రైల్వే గేట్ ఆవరణలో స్థానిక జెట్టా సిద్దులు కార్యాలయంలో శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా అధ్యక్షులు ఎండి.కుర్షిద్ పాషా, జనం టీవీ శంకర్, జెట్టా సిద్దులు, ఎగ్గిడి మల్లేష్, పాగంటి కృష్ణ, ఎగ్గిడి రవి, కాంగ్రెస్ పార్టీ పట్టణ సెక్రటరీ జనరల్ మల్లెల శ్రీకాంత్, అంగడి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన క్రికెట్ క్రీడోత్సవాలు

ఆత్మకూరు(ఎం) (ప్రభాతవార్త):



నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో ప్రతికంఠం వెంకటరామనరసరాజు-మాణిక్యమ్మల జ్ఞాపకార్థం ఈనెల 1వ తేదీ నుండి ప్రారంభమైన జిల్లా స్థాయి క్రీడోత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. జిల్లాలోని వివిధ గ్రామాల నుండి 36 జట్లు ఈ టోర్నమెంట్‌లో పాల్గొన్నాయి. ఫైనల్ మ్యాచ్ ఆత్మకూర్, కునూరు జట్ల మధ్య జరుగగా కునూర్ జట్టు విజయం సాధించింది. ఆత్మకూర్ జట్టు రెండవ స్థానంలో నిలిచింది. మ్యాచ్ అనంతరం గెలుపొందినజట్లకు బహుమతి ప్రధానోత్సవం నిర్వహించడం జరిగింది. మొదటి బహుమతి రూ.20,016, రెండవ బహుమతి రూ.10,016లను బహుమతుల దాతలు ప్రతికంఠం వరుణ్‌రాజు, దుష్యంత్ రాజు, మనీష్ రాజు, నిపున్ రాజు, జయంత్ రాజు, డాక్టర్ రామరాజు, మధన్ మోహన్ రాజు, చాణక్యరాజు, అభిషేక్ రాజు విజేతలకు అందివడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి, మాజీ సర్పంచులు జన్నాయికోడే నగేష్, ప్రతికంఠం పూర్ణచందర్‌రాజు, ప్రతికంఠం హేమలత, రాజు, బీసు చందర్ గౌడ్, నాయకులు యాస ఇంద్రారెడ్డి, జన్నయికొడే యుగేందర్, పోతాగని మల్లేష్, చెరుకు శ్రీనివాస్, బండారి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తుర్కపల్లి ఎస్సైగా తక్యుద్దీన్ బాధ్యతలు స్వీకరణ

తుర్కపల్లి (ప్రభాతవార్త):
తుర్కపల్లి మండల ఎస్సైగా మహమ్మద్ తక్యుద్దీన్ పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తుర్కపల్లి మండలంలో 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తన వంతు కృషి చేస్తామని అన్నారు. ప్రజల సహాయ సహకారాలతో ముందుండి పని చేస్తామన్నారు.






# ఈనెల 16న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మెను విజయవంతం చేయాలి

## - రైతుసంఘం రాష్ట్ర కమిటి సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు



*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త*

ఈనెల 16న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మెలో కార్మికులందరు పాల్గొని విజయవంతం చేయాలని రైతుసంఘం రాష్ట్ర కమిటి సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు పిలుపునిచ్చారు. శుక్రవారం నేరేడుచర్ల పట్టణంలో సిఐటియు జిల్లా కమిటి సభ్యులు నీలా రామ్మూర్తి, నేరేడుచర్ల భవన నిర్మాణ కార్మికసంఘం అధ్యక్షులు యారవ శ్రీనివాస్‌లతో కలిసి సమ్మె కరపత్రాలను విడుదల చేసిన సందర్భంగా మాట్లాడుతూ దేశంలో అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి నరేంద్ర మోడీ 4 లేబర్‌కోడ్ చట్టాలను తీసుకొచ్చారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ చట్టాలతో కార్మికులుప్రభుత్వం నుండి లబ్దిపొందే అవకాశంకోల్పోతున్నారన్నారు. కేంద్రం ప్రజా వ్యతిరేక విధానాలను విరమించుకోవాలన్నారు. కార్మిక సంక్షేమ సంఘంలోని నిధులను కార్మికులకే ఖర్చు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశంలో అన్ని కార్మిక సంఘాలు ఒక్కటై ఈనెల 16న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మెను నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ సమ్మెలో కార్మికులందరుభారీ ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా కమిటి సభ్యులు పాతూరి శ్రీనివాసరావు, షేక్ సత్తార్, గుంజ రవీందర్, మట్టయ్య, నాగరాజు, శ్రీను, భిక్షం, దశరద్, కరీముల్లా, రహీంతుల్లా, కోటయ్య తదితర భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజలంతా పాల్గొనాలి

## - రాధాకృష్ణమూర్తిశర్మ

*మేళ్లచెరువు ఫిబ్రవరి 9 ప్రభాతవార్త*

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం జరిగిన సౌరయాగ ఏర్పాట్ల సమావేశంలో శ్రీమాత ఛారిటబుల్‌ట్రస్ట్ త్రిశత్యాత్మక చండీ పీఠం నిర్వాహకులు కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ సీతాకుమారి మాట్లాడుతూ ఈనెల 10వ తేది శనివారం ఉదయంనుంచి 30రోజులపాటు శ్రీవెంకటేశ్వరుని సన్నిధిన త్రిద మహాసౌరఅరుణ ద్వాదశ ఆవరణపూర్వక మహాసౌరయాగం నిర్వహిస్తున్నామని గ్రామ ప్రజలంతా పాల్గొని దైవఅనుగ్రహం పొందాలని కోరారు. లక్ష్మి గణపతి హోమములు, లక్ష్మినర్సింహహోమములు, సుదర్శన యాగములు, హోమములు, నిత్యహారతులు, నిత్యపూర్ణాహుతి, అన్నప్రసాద వితరణ, విశేషఅర్చనలు, అభిషేకములు, దైవనామస్మరణ, భజనలు 30రోజులపాటు నిర్విరామంగా జరుగుతాయని భక్తులంతా భక్తి శ్రద్దలతో ప్రతిరోజు పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, సాయిగోపాలశర్మ, సాయిశర్మ, ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, రాఘవాచార్యులు, లక్ష్మినర్సింహాచార్యులు, రంగ భట్టరాచార్యులు, మృత్యుంజయశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనంజయశర్మ, వెంకటప్రసాదాచార్యులు, వాసుదేవాచార్యులు, భరణిశర్మ, సురేంద్రశర్మ, సుధాకరశర్మ, చంద్రశేఖరశర్మతోపాటు గ్రామపెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

# సోమప్ప దేవాలయం ధర్మకర్తల మండలి నియామకంకు దరఖాస్తుల స్వీకరణ

*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త*



కాకతీయుల, రెడ్డిరాజుల పూజలందుకున్న చారిత్రాత్మక నేరేడుచర్ల మండలంలోని భృగుమాలిక సోమేశ్వరస్వామి దేవస్థానంకు ధర్మకర్తల మండలి నియామకం కొరకు నేటి నుండి 20రోజుల వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఉప కమీషనర్ దేవాదాయ ధర్మాదాయశాఖ హైద్రాబాద్ ఉత్తర్వులు జారీ చేసినట్లు శుక్రవారం ఆలయ మేనేజర్ కొంకపాక మృత్యుంజయశాస్త్రి తెలిపారు. ఆసక్తి కలవారు, ఆధ్యాత్మిక భావంతో సేవలందించేవారు దరఖాస్తు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ఈనెల 16న సోమప్ప దేవాలయంలో బహిరంగ వేలం

*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలంలోని సోమప్ప దేవాలయంలో మహా శివరాత్రి సందర్భంగా మార్చి 7 నుండి 11వ తేది వరకు టెంకాయలు, లడ్డు, పులిహోర, సైకిల్ పార్కింగ్ కోసం ఈనెల 16న బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ మేనేజర్ కొంకపాక మృత్యుంజయశాస్త్రి, ఆలయ పూజారి ఇరువంటి శ్రీనివాసశాస్త్రిలు శుక్రవారంతెలిపారు. బహిరంగ వేలంలో పాల్గొనేవారు టెంకాయలు అమ్మకానికి రూ.5,000లు, లడ్డు, పులిహోరకు రూ.5,000లు, సైకిల్ పార్కింగ్‌కు రూ.3,000లు డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని కోరారు. పాటదారులు దేవాలయ నియమాలు పాటించి సహకరించాలని కోరారు.

# పరిసరాల పరిశుభ్రత పాటిస్తే వ్యాధులు దూరం

## - డిప్యూటి డిఎం అండ్ హెచ్‌వో డాక్టర్ నిరంజన్

*హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త*



పరిసరాల పరిశుభ్రత పాటించడం వల్ల వ్యాధులకు దూరంగా ఉండవచ్చని డిప్యూటి డిఎం అండ్ హెచ్‌వో డాక్టర్ నిరంజన్ అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్ మున్సిపాల్టీ పరిధిలోని మాధవరాయినిగూడెంనందు పారిశుధ్యం, దోమల నిర్మూలన చర్యలను పరిశీలించి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులకు దూరంగా ఉండవచ్చని, ఇంటి చుట్టుపక్కల మురుగు నీరు లేకుండా నిల్వ లేకుండా చూసుకోవడం ద్వారా ప్రజలు మెరుగైన ఆరోగ్యం పొందవచ్చన్నారు. నివాస గృహాలచుట్టుపక్కల నీటి నిల్వలు ఉన్న ఎడల దోమల వ్యాప్తి జరిగి మలేరియా, డెంగ్యు, బోదకాలు, చికెన్‌గున్యా, మెదడువాపువంటి వ్యాధులు వ్యాపిస్తాయన్నారు. ఇంటి చుట్టుపక్కల పగిలిన కుండలు, టైర్లు, జాడీలు, డిస్పోజల్ గ్లాస్‌లలో నీరు నిల్వ లేకుండా చూడాలని, వారానికి ఒకరోజు డ్రైడే పాటించి నీటితొట్లు, డ్రమ్ములు,ఓవర్ హెడ్‌ట్యాంక్‌లను కడిగి ఆరబెట్టడం మంచిదని సూచించారు. మండలవ్యాప్తంగా ఐదు టీంలతో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ డ్రైడే మరియు దోమల లార్వా నిర్మూలన చర్యలను చేపట్టనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్‌ఆఫీసర్ పద్మ, బస్తీ దవాఖాన వైద్యులు డాక్టర్ వాణి, ఆరోగ్య కార్యకర్తలు ఇందిరాల రామకృష్ణ, మాధవి, లికిత్, 28వ వార్డ్ కౌన్సిలర్ గంగరాజు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్‌నగర్ పాఠశాలకు రెండు సీలింగ్ ఫ్యాన్లు బహుకరణ

*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నేరేడుచర్ల పట్టణ మహిళ అధ్యక్షురాలు కందిబండ వాసంతి హరిప్రసాద్‌ల కుమారుడు కందిబండ కిరణ్ జన్మదినం సందర్భంగా శుక్రవారం స్థానిక రాజీవ్‌నగర్‌లోని ప్రాథమిక పాఠశాలకు రెండు సీలింగ్ ఫ్యాన్లు విరాళంగా అందజేశారు. పాఠశాల, అంగన్‌వాడీ విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్లను, చాక్లెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘం పట్టణ అధ్యక్షురాలు కందిబండ వాసంతి, ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాచకొండ శ్రీనివాసరావు, మహిళ సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు గెల్లి మహాలక్ష్మి, పట్టణ కోశాధికారి గరిణె రాధిక, వాసవిక్లబ్ జోన్ చైర్మన్ కొత్త లక్ష్మణ్, వనితాక్లబ్ మాజీ కోశాధికారి ఈగ భాగ్యలక్ష్మి, గరిణె సతీష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరిత, ఉపాధ్యాయురాలు కందిబండ అనసూయ, అంగన్‌వాడీ టీచర్ పాపమ్మ తదతరులు పాల్గొన్నారు.



# మంత్రుల పర్యటనలో జేబుదొంగల చేతివాటం

## - జేబులో సొమ్ములు పోయి నేతలు, కార్యకర్తల గగ్గోలు

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 9ప్రభాతవార్త*

రెండు రోజుల క్రితం హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రానికి తెలంగాణ రాష్ట్ర ముగ్గురు మంత్రులు 100 పడకల ఆస్పత్రి సమీక్ష సమావేశానికి హెలికాప్టర్ దిగిన సందర్భంలో చూసేందుకు వచ్చిన నాయకులు, కార్యకర్తలు మంత్రులను ప్రసన్నం చేసుకునేందుకు ఎగబడటంతో ఇదే అదనుగా దొంగల చేతివాటం ప్రదర్శించిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మంత్రుల పర్యటనలో తమ పార్టీ నేతలను ప్రసన్నం చేసుకునేందుకు జిల్లా నలుమూలలనుంచి హుజూర్‌నగర్ పట్టణానికి వచ్చిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు హెలిపాడ్ దిగిన చోట ఎదురు చూస్తున్న సమయంలో హెలిపాడ్ కిందకుదిగి గాలి బాగావీస్తున్న సమయంలో అదను చూసుకొని జేబు దొంగలు ముఖ్య నేతల జేబులను ఖాళీ చేశారు. నేరేడుచర్ల మండలానికి చెందిన ముగ్గురు నేతలతోపాటు హుజూర్‌నగర్, గోపాలపురం తదితర గ్రామాల ముఖ్య నేతల జేబులో ఒక్కొక్కరి నుండి రూ.30 నుండి రూ.40వేల చొప్పున సుమారు రూ.3నుండి 4లక్షల వరకు దొంగిలించినట్లు సదరు నేతలు బయటకు చెప్పుకోలేక వారి సన్నిహితుల మద్య వెలుగులోకి వచ్చింది. ఇలాంటి జన సందోహం ఉన్న ప్రాంతాలలో దొంగల చేతివాటం షరా మామూలు అయినప్పటికీ తక్కువ మంది ఉన్నచోట కూడా ఇలా జరగడంతో సదరు నేతలు ఏం చేయాలో ఎవరికి చెప్పుకోలేక తమలో తామే కుమిలిపోతున్నట్లు బాధ పడుతున్నట్లు సన్నిహితవర్గాలు తెలుపుతున్నారు. ఆశ్చర్యకర విషయం ఏవిటంటే సీక్రెట్ జేబులో పెట్టిన డబ్బులు సైతం సునాయాసంగా దొంగిలించడం మంత్రుల పర్యటనలో ఈ హైటెక్ దొంగల పరిపాటిగా మారింది. మంత్రుల రక్షణకోసం ఇబ్బందులు పడే పోలీసులు దిగువ స్థాయినేతల జేబులు కొల్లగొడుతుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. ఇలాంటి కార్యక్రమాలు జరిగినపుడు నిఘా పెంచాల్సినఅవసరం ఎంతైనా ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.

# గ్యాస్ ఏజెన్సీలు అక్రమ వసూళ్లను ఆపేయాలి

మోత్కూర్,ఫిబ్రవరి 09, (ప్రభాతవార్త):

గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకం పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ఏడాది క్రితం వరకు రూ.30వరకు ముక్కు పిండి వసూలు చేసిన ఏజెన్సీలు ఇప్పుడు రూ.50కి పెంచి దోపిడీ చేస్తున్నాయి. అదనంగా ఎందుకు ఇవ్వాలని ఎవరైనా ప్రశ్నిస్తే సిలిండర్ సరఫరా సమయంలో చుక్కలు చూపిస్తున్నారు. సదరు వినియోగదారుడి వివరాలను నోట్ చేసుకుని ఓటిపి చెప్పే గానీ గ్యాస్ సిలిండర్ అందట్లేదు, ఆలస్యంగా సిలిండర్లు వంపిణీ చేయడం, లేదంటే లేనిపోని సాకులు చెప్పి సతాయించడం పరిపాటిగా మారింది. ఏజెన్సీల మధ్య పోటీ నెలకొన్నప్పటికీ, దోపిడి విషయంలో మాత్రం అంతా సిండికేట్‌గా మారి డెలివరీ బాయ్స్ రూపంలో తెగబడుతున్నారు. వినియోగదారుల ఇంటికి సిలిండర్లను తెచ్చి ఇవ్వాల్సిన బాధ్యత గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులదే. నిర్ణీత దూరం దాటిన సందర్భంలోనే చమురు సంస్థల నిబంధనల మేరకు డబ్బులు తీసుకోవాలి. మండలంలో అలాంటి పరిస్థితి చాలా తక్కువగా ఉంటుంది. వినియోగదారులెవరైనా ఇలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటే చమురు సంస్థల టోల్ ఫ్రీ నెంబర్‌లకు ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యం. డెలివరీ బాయ్స్ రూపంలో జరుగుతోన్న వసూళ్లకు ఏజెన్సీ నిర్వాహకులే బాధ్యత వహించాల్సి ఉంటుంది. మండలంలోని వివిధ



గ్రామాల నుంచి వినియోగదారులు ఆటోలలో ద్విచక్ర వాహనాలలో స్వయంగా వెళ్లి తేచుకుంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే గ్యాస్ ఏజెన్సీలపై చర్య తీసుకుని వినియోగదారులకు సమయానికి గ్యాస్ అందించాలని బీజేపీ మండల ఉపాధ్యక్షులు గుదె మధుసూదన్ యాదవ్ డిమాండ్ చేశారు.

# అంగన్వాడీ చిన్నారులకు కుర్చీలు బహుకరణ

మాడ్గులపల్లి,ఫిబ్రవరి 09, (ప్రభాతవార్త):

కన్నతల్లిపై ఉన్నటువంటి ప్రేమకు గుర్తుగా ఆమె జ్ఞాపకార్థం త్రిపురారం మండలం బెజ్జికల్ గ్రామానికి చెందిన బండారు భరత్ కుమార్, హిమబిందు దంపతులు అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు చేయూతను అందించారు. మాడ్గులపల్లి మండలంలోని ఆగామోత్కూర్ గ్రామంలోని అంగన్వాడీ-2 కేంద్రంలోని చిన్నారులకు కూర్చునేందుకు అవసరమైన కుర్చీలను అందజేశారు. ఈ సందర్భంగా భరత్ కుమార్, హిమబిందు దంపతులు మాట్లాడుతూ.. తన మాతృమూర్తి సక్కుబాయికి చిన్నారులు అంటే చాలా ఇష్టమని, ఆమె అందరికీ ఇద్యానందించాలనే సంకల్పంతో పాఠశాలను స్థాపించి, వందలాది మంది విద్యార్థులకు విద్యను అందించారని గుర్తు చేశారు. ఆనాటి విద్యార్థులలో చాలామంది నేడు ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు. మావంతు బాధ్యతగా ఆమె జ్ఞాపకార్థం అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు కుర్చీలను అందించడం ఆనందంగా ఉందన్నారు. నేటి బాలలే రేపటిపౌరులని భావిభారత పౌరులను తీర్చిదిద్దే తొలిమెట్టు అంగన్వాడీ కేంద్రమేనన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు



అవసరమైన సౌకర్యాలు కల్పించడం కోసం దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహాయసహకారం అందించాలని అంగన్వాడీ టీచర్ మిర్యాల హేమలత కోరారు. ఈ సందర్భంగా భరత్ కుమార్ దంపతులను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

# మున్సిపల్ చైర్ పర్సన్‌పై నెగ్గిన అవిశ్వాసం

## -కాంగ్రెస్‌తో జత కట్టిన కారు కౌన్సిలర్‌లు

మోత్కూర్,ఫిబ్రవరి 09, (ప్రభాతవార్త):

మోత్కూర్ మున్సిపాలిటీ మున్సిపల్ చైర్మన్‌పై బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాసం శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో నెగ్గింది. వివరాల్లోకి వెళితే డిసెంబర్ నెలలో మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రమ్మపై సొంత పార్టీకి చెందిన ఐదుగురు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీకి చెందిన ఐదు కౌన్సిలర్లు అవిశ్వాసం పెడుతూ తీర్మానం కాపీని జిల్లా కలెక్టర్‌కు, ఆర్డిఓ అందజేశారు. స్వీకరించిన ప్రభుత్వ అధికారులు శుక్రవారం అవిశ్వాస తీర్మానానికి అనుమతినిచ్చారు. భువనగిరి ఆర్డిఓ ప్రొసీడింగ్ ఆఫీసర్ అధికార అమరేందర్ ఆధ్వర్యంలో 11 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శ్రీకాంత్ సమక్షంలో అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అవిశ్వాసానికి అనుకూలంగా బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఐదుగురు కాంగ్రెస్ కౌన్సిలర్ ఐదుగురు అనుకూలంగా ఓటు వేయడంతో మున్సిపల్



చైర్మన్ సావిత్రి మేఘారెడ్డిపై పెట్టిన అవిశ్వాసం నెగ్గినట్లుగా ప్రొసిడింగ్ అధికారి ఆర్డీఓ అమరేందర్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గొల్లపల్లి వెంకటయ్య, బీఆర్ఎస్ కౌన్సిలర్లు విజయ, లంకల సుజాత, పురుగుల వెంకన్న స్వామి, కుమరస్వామి, కాంగ్రెస్ కౌన్సిలర్లు శిరీష, గుర్రం కవిత, రజిత మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కౌన్సిలర్‌లపై భగ్గుమన్న బీఆర్ఎస్ నేతలు

మోత్కూర్,ఫిబ్రవరి 09, (ప్రభాతవార్త):

బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుతో గెలిచిన కౌన్సిలర్లు కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వడంపై బీఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రమ్మ దగ్గర డబ్బులు తీసుకొని అవసరాలకు ఉపయోగించుకొని అవకాశం దొరికినప్పుడు కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వడంపై బీఆర్ఎస్ కార్యకర్తలు భగ్గుమని వ్యతిరేకిస్తూ తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. గెలవడం కోసం డబ్బులు ఖర్చు పెట్టుకుని డబ్బులు సంపాదించడం కోసం బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. బీఆర్ఎస్ చైర్మన్ దగ్గర గెలవడం కోసం డబ్బులు తీసుకున్న కౌన్సిలర్లు గెలిచిన తర్వాత డబ్బులు తీసుకున్న కౌన్సిలర్లు కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వడంపై కార్యకర్తలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు.

## పీవీ నరసింహారావు భారతరత్న ప్రకటించడం హర్షనీయం

వేములపల్లి,ఫిబ్రవరి 09, (ప్రభాతవార్త):

భారతదేశం అత్యంత క్లిష్టమైన పరిస్థితిలో ఉండగా భారత ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తెలంగాణ ముద్దు బిడ్డ పీవీ నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డుతో గౌరవించడం హర్షనీయమని వేములపల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ నేత నాగవెళ్లి మధు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాష్ట్రంలో ఒక జిల్లాకు పీవీ నరసింహారావు పేరు పెడితే మరింత బాగుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.




## జాతీయ సైన్స్ సంబరాల జిల్లా విజేతలకు బహుమతులు

శాలిగౌరారం,ఫిబ్రవరి 09, (ప్రభాతవార్త):



జాతీయ సైన్స్ సంబరాలలో భాగంగా శాలిగౌరారం ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి పోటీలలో డి.నంద(డ్రాయింగ్), పెర్క కొండారం హై స్కూల్, ఎస్.ప్రవళిక(కవిత్వం) పెర్క కొండారం హైస్కూల్, జి.ప్రత్యూష(పాటలు) గీతాంజలి హైస్కూల్ శాలిగౌరారం, బి.తేజస్విని(ఉపన్యాసం) కేజీబీవీ శాలిగౌరారం నుంచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మేక నాగయ్య, మండల నోడల్ అధికారి ఎం.సైదులు విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు.

## రైతు మల్లయ్య కుటుంబానికి హమాలీల ఆర్థిక సాయం

శాలిగౌరారం,ఫిబ్రవరి 09, (ప్రభాతవార్త):



ఇటీవల విద్యుత్ షాక్‌తో మృతి చెందిన రైతు, హమాలీ జోగు మల్లయ్య కుటుంబానికి శాలిగౌరారం హమాలీల సంఘం ఆధ్వర్యంలో రూ.20వేలు ఆర్థిక సాయం అందించారు. మల్లయ్య అకాల మరణం పట్ల వారు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి బట్ట శ్రీనివాస్, బండారు శేఖర్, ఉపాధ్యక్షులు నిమ్మల యాదయ్య, జమ్ము నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా అనుదీప్

నాగారం,ఫిబ్రవరి 09, (ప్రభాతవార్త):



నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామానికి చెందిన ఎర్ర అనుదీప్ తుంగతుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు నియామక పత్రం అందజేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అనుదీప్ మాట్లాడుతూ.. నా ఎన్నికకు సహకరించిన మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డికి, డిసిసి జిల్లా అధ్యక్షులు చేవిటి వెంకన్న యాదవ్‌కి, డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబుకి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు వేల్పుల రమేష్‌కి, నాగారం మండల పార్టీ అధ్యక్షుడు తోడుసు లింగయ్యకి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎల్మకంటి సోమనలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.

# ఘనంగా సీతారాముల జాతర

– భారీగా తరలి వచ్చిన భక్తజన సందోహం

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో శ్రీ సీతారామ చంద్రస్వామి జాతర శుక్రవారం ఘనంగా జరిగింది. ప్రతి సంవత్సరం మాఘ అమావాస్య రోజున స్వామి వారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేయడం ఆనవాయితీగా వస్తుంది. జోగాపూర్ రాముని జాతరకు గ్రామస్తులే మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. చందుర్తి జడ్పీటిసి నాగం కుమార స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. జడ్పీటిసికి అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచ్‌లు నాగం రాజమల్లయ్య, మ్యాకల పర్శ రాములు, ఎంపిటిసి మ్యాకల గణేష్, రామాలయ కమిటీ చైర్మన్ బిల్లా వెంకట్



రాములు, నాయకులు ధర్మపురి శ్రీనివాస్, గజవాడ రాము, నాగం గణేష్, మద్దిరాల ప్రవీణ్‌తోపాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# బిజెపి నాయకుల సంబురాలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



పివి నరసింహ రావుకు కేంద్ర ప్రభుత్వం భారత రత్న ఇవ్వటాన్ని హర్షిస్తూ బిజెపి చెన్నూరు ప్రభారి క్యాతం వెంకట రమణ ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన చౌరస్తాలో స్వీట్లు పంపిణీ చేశారు. కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ పివి నరసింహ రావు కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రధాని అయినప్పటికీ వారి సేవలకు గుర్తుగా భారత రత్న ప్రకటించడాన్ని దేశ ప్రజలందరికీ గర్వకారణమని అన్నారు. కార్యక్రమంలో నాయకులు పెద్దపల్లి రవీందర్, సుల్వ లక్ష్మినర్సయ్య, మహావాది రామన్న, గుండబోయిన లక్ష్మణ్, జక్కుల నరహరి, సీతకారి చంద్రశేఖర్, సిరిశెట్టి మల్లేష్ గౌడ్, బూడిద రమేష్, జనగామ సాగర్, బొల్లారం రామకృష్ణ, అరిగెల శ్రావణ్‌పాల్గొన్నారు.

# పివికి భారత రత్న పురస్కారాన్ని ప్రకటించడం పట్ల హర్షం

ముస్తాబాద్, ప్రభాతవార్త.

భారత మాజీ ప్రధాని స్వర్గీయ పివి నరసింహ రావుకు, వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్‌కు కేంద్ర ప్రభుత్వం దేశ అత్యున్నత పురస్కారం భారత రత్న ప్రకటించడం పట్ల ముస్తాబాద్ మండల బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు హర్షం ప్రకటించారు. దివంగత పివి నరసింహ రావుకు భారత రత్న పురస్కారం ప్రకటించడం తెలంగాణకు దక్కిన గౌరవంగా ముస్తాబాద్ మండల బిజెపి అధ్యక్షులు మేరుగు అంజా గౌడ్, పార్టీ నేతలు దేశ ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపారు.

# లొంకా వీర హనుమాన్ ను దర్శించుకున్న బిజెపి మండల అధ్యక్షులు జక్కుల తిరుపతి

వేములవాడ రూరల్, ప్రభాత వార్త:



వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో వెలసిన లొంకా వీర హనుమాన్ స్వామి వారిని బిజెపి మండల అధ్యక్షులు జక్కుల తిరుపతి గ్రామస్తులతో కలిసి దర్శించుకున్నారు. మాఘా అమావాస్య సందర్భంగా స్వామి వారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి పాడి పంటతో అందరూ ఆనందంగా ఉండాలని స్వామివారిని మనస్ఫూర్తిగా వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో ఎంతో మంది భక్తులు స్వామివారి దర్శనానికి వస్తున్నారని స్థానిక నాయకత్వం చొరవ తీసుకుని లొంకా హనుమాన్ దేవాలయాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నందగిరి రాహుల్ గౌడ్, ఏడుమ్యాకల మధుకర్, జంగం వంశీ, సామోజీ గౌతం, వనపర్తి పరశురాములు, చందనం కిషోర్, ఉప్పుల గౌతం, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పివికి భారతరత్న అవార్డు దక్కడం హర్షనీయం

మల్యాల, ప్రభాత వార్త:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉక్కుమనిషిగా కరీంనగర్ ఉమ్మడి జిల్లావాసిగా బహుభాషా కోవిదుడు, దివంగత నేత పివి నరసింహ రావు కి కేంద్ర ప్రభుత్వం భారత రత్న అవార్డును కేటాయించడం హర్షనీయమని మల్యాల మండలం బిజెపి అధ్యక్షులు నేరెళ్ళ శ్రావణ్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఎన్నో కీలక బాధ్యతలు చేపట్టి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ యొక్క ప్రాముఖ్యతతో పాటు భారతదేశ ప్రాధాన్యతలను ప్రపంచ దేశాలకు చాటినప్పటికి కాంగ్రెస్ పార్టీ పివి అంత్యక్రియలను అధికారికంగా నిర్వహించక పోగా ఆ పార్టీ హయంలో ఎలాంటి అవార్డులు కేటాయించ కుండా అణిచివేశారని విమర్శించారు. దేశానికి వన్నె తెచ్చిన వ్యక్తికి మోడీ ప్రభుత్వం భారతరత్న అవార్డులు కేటాయించడం గర్వకారణం అన్నారు.

# గృహజ్యోతి అర్హుల నమోదు పరిశీలించిన విద్యుత్ ఎస్ఈ సత్యనారాయణ

మల్యాల, ప్రభాత వార్త:



రాష్ట్ర ప్రభుత్వం 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగదారులకు అందిస్తున్న గృహజ్యోతి పథకంలో అర్హులను ఎంపిక చేసేందుకు గాను మల్యాల మండలంలో నిర్వహిస్తున్న నమోదు ప్రక్రియను శుక్రవారం జగిత్యాల జిల్లా ఎన్‌పిడిసిఎల్ సూపరిండెంట్ ఇంజనీర్ జి. సత్యనారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా గృహ జ్యోతి పథకం ద్వారా అర్హుల జాబితా ప్రకారం వారి ఆధార్ కార్డ్, సెల్ నెంబర్, రేషన్ కార్డుతో పాటు కరెంటు బిల్లుకు సంబంధించిన వివరాల నమోదు పై సిబ్బంది నమోదు చేస్తున్న వివరాలను ఆయన పరిశీలించారు. ఎటువంటి పొరపాట్లు లేకుండా బాధ్యతయుతంగా లబ్ధిదారుల వివరాలు నమోదు చేయాలని ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి సూచించారు. సబ్ డివిజన్ పరిధీలో సుమారు 26 వేల గృహ వినియోగదారుల కనెక్షన్లు ఉన్నాయని, వీరందరూ ఇండ్లకు వచ్చే బిల్డింగ్ సిబ్బందికి తమ రేషన్ కార్డు, ఆధార్ కార్డు వివరాలతో అందుబాటులో ఉండి సహకరించాలని అన్నారు. ఈనెల 15 లోపే నమోదు కార్యక్రమాలు పూర్తి కానునందున వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని, అందుబాటులో లేనివారు సమీప విద్యుత్ ఏఈ లేదా అకౌంట్స్ వద్ద కూడా తమ వివరణ చేయవచ్చునని కూడా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్యాల సబ్ డివిజన్ ఏడి బాలలింగం, టెక్నికల్ ఏడి నగేష్, అకౌంట్స్ అధికారి రమేష్, విద్యుత్ సబ్ ఇంజనీర్లు గంగరాజు, జగదీశ్వర్ పాల్గొన్నారు.

# రూ.500 గ్యాస్ అమలు కొరకు ప్రభుత్వం సిద్ధం

గుర్రంపోడ్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:

రూ. 500లకు గ్యాస్ అందించడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. అందుకు గ్రామ కార్యదర్శులు అర్హుల జాబితాను సిద్ధం చేస్తున్నారు. శుక్రవారం ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్ల ద్వారా ఇంటింటికి తిరిగి ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా జాబితాను సిద్ధం చేస్తున్నారు. అతి త్వరలోనే ఈ పథకం అమలులోకి వచ్చే అవకాశం ఉందని కొప్పోల్ గ్రామ కార్యదర్శి సతీష్ తెలిపారు. ప్రజాపాలన దరఖాస్తుల్లో గ్యాస్‌కి సంబందించిన వివరాలు తప్పుగా నమోదు అయిన వారు గ్యాస్‌బుక్ తీసుకొచ్చి సరి చేసుకోవాలని వారు అన్నారు.

# మిర్చి పంట సాగుపై అవగాహన కార్యక్రమం

పెద్దవూర, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:

పెద్దవూర రైతు వేదికలో రైతులకు మిర్చి పంట సాగులో పాటించవలసిన పద్ధతుల గురించి పురుగు మందుల యాజమాన్య పద్ధతుల గురించి పెద్దవూర మండల వ్యవసాయాధికారి సందీప్‌కుమార్, ఏఈఓ ఆంజనేయులు రైతులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

తుంగతుర్తి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:



కృష్ణా జలాల హక్కుల సాధనకై ఈనెల 13న నల్లగొండ జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యమ నేత, మాజీ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని చలో నల్లగొండ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములు, వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్ దొంగరి శ్రీనివాస్, గోపగాని శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రికెట్ పోటీల్లో లక్కారం జట్టు ఘన విజయం

ముత్తారం, ప్రభాతవార్త.



రామగిరి మండలం బేగంపేట గ్రామంలో భోనగిరి లడ్డు స్మారకార్థం ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌లో ముత్తారం మండలం లక్కారం జట్టు ఘన విజయం సాధించింది. ఫైనల్ మ్యాచ్‌లో అడ్రియాల జట్టుతో తల పడ్డ లక్కారం జట్టు మొదట బ్యాటింగ్ చేసి 103 పరుగులు సాధించింది. తరువాత బ్యాటింగ్ చేసిన అడ్రియాల జట్టు 75 పరుగులు తీసింది. దీంతో మొదట బ్యాటింగ్ చేసిన లక్కారం జట్టు విజయం సాధించింది. విజయం సాధించిన లక్కారం జట్టును సర్పంచ్ అత్తె లలిత, మాజీ ఎంపిపి, రైతు బంధు మండల కన్వీనర్ అత్తె చంద్రమౌళి అభినందించారు.

# ఫిబ్రవరి 12న సదరం స్లాట్ బుకింగ్


పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

దివ్యాంగుల వైద్య నిర్ధారణ పరీక్షల కోసం ఫిబ్రవరి 12న సోమవారం ఉదయం 11.30గంటల నుంచి మీ సేవ కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వి.శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగుల రశీదుతోపాటు వికలాంగత్వ పరీక్షా కాపీ, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ పోర్టు సైజ్ ఫొటో, వ్యక్తిగత మెడికల్ రిపోర్టులను తీసుకొని రావాలని డిఆర్‌డిఓ శ్రీధర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మాఘమాసం... మంచి సమయం

### శుభకార్యాలకు ముహూర్తాలు

### నేటి నుండి మాఘ మాసం ప్రారంభం



**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 09,ప్రభాతవార్త:** శుభ ముహూర్తాలకు మంచిరోజులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న వారికి ఆశలు తీరే నెల వచ్చేసింది. ఇంతకాలం పుష్యమాసం (శూన్యమాసం) కావడంతో శుభకార్యక్రమాలు జరగలేదు. నేడు 10 (శనివారం) నుంచిమాఘ మాసం ప్రారంభమవుతుంది దీంతో వివాహాలు, గృహప్రవేశాలు, శంకుస్థాపనలు జరగనున్నాయి. మాఘ, పాల్గుణ మాసాలు మంచిదని చెబుతున్నారు. ఈనెండు నెలల్లో ఈనెల 11 నుంచి ఏప్రిల్ 4 వరకు పండితులు ముహూర్తాలు నిర్ణయిస్తున్నారు. వేసవికాలంలో పెళ్ళిల్ల జోరు ఉండబోతుంది. వ్యవసాయ పనులు ముగుస్తుండటంతో ఇళ్ళలో శుభకార్యాలకు రైతులు సిద్దమవుతున్నారు. అయితే ఈసారి ఉగాది దాటిన తర్వాత సుమారు నెలల నెలల పాటు శుభ కార్యక్రమాలకు బ్రేక్ పడనుంది. ఏప్రిల్ 30 నుంచి ప్రారంభమవుతున్న మూఢం జులై 10 వరకు ఉండటంతో శ్రావణమాసానికి అంటే ఆగస్టు నెలకు కొందరు వాయిదా వేసుకుంటున్నారని పండితులు చెబుతున్నారు. సాధారణంగా వివాహాలు వేసవి సెలవుల్లో చేయాలని ఎక్కువ మంది భావిస్తరు. ఈసారి అందుకు అవకాశం లేకుండా పోయింది. ఉగాది తర్వాత కేవలం ఐదు ముహూర్తాలు 18, 19,20,21,24 తేదీల్లో ఉన్నాయని ఆ తర్వాత శుభకార్యక్రమాలకు అవకాశం లేదని పండితులు చెబుతున్నారు. పెళ్ళిళ్ళు ఇతర శుభకార్యక్రమాలు జరుగుతుంటే పలు రంగాల వారికి ఉపాధి, దొరుకుతుంది. పురోహితులతో పాటు, పెళ్ళి వేదికలు తయారుచేసేవారు, బంగారం వర్తకులు, బ్యాండు వాయిద్యగాళ్ళు, ఫోటో, వీడియోగ్రాఫర్స్, కిరాణా, పూలు, కూరగాయలు వర్తకులు, ఈవెంట్ల నిర్వాహకులకు మంచి గిరాకి ఉంటుంది. ఈ సారి అంతగా మహూర్తాలు లేకపోవడంతో వారంతా ఆందోళన చెందుతున్నారు. వడిబియ్యం నుంచి పెళ్ళిళ్ల వరకు ఉగాది లోపల, లేదంటే ఆగస్టులో చేసుకోవాలని చిట్యాల మండలంలోని చిన్నకాపర్తికి చెందిన పురోహితుడు భోగ మహేష్ చెబుతున్నారు.

## రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

-అజాగ్రత్త, నిర్లక్ష్యం వల్లే ఎక్కువ రోడ్డు ప్రమాదాలు

-ఆటో డ్రైవర్ల అవగాహన సదస్సులో జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఐపిఎస్




**ప్రభాతవార్త సూర్యాపేట :** శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో పబ్లిన్ క్లబ్ హాల్ నందు ఆటో డ్రైవర్లకు డీఎస్పీ నాగభూషణం, సీఐ రాజశేఖర్, ట్రాఫిక్ ఎస్ఐ నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ట్రైనీ ఐపిఎస్ అధికారి రాజేష్ మీనాతో కలిసి జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఐపీఎస్ పాల్గొన్నారు. ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నియమ, నిబంధనలు, మోటార్ ట్రాన్స్‌పోర్ట్ చట్టాలపై జిల్లా ఎస్పీ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. అలసత్వం, నిర్లక్ష్యంతో ప్రమాదాలకు బాధ్యులు కావద్దని, బాధ్యతగా నడుచుకోవాలని అన్నారు. ప్రమాద సమయంలో ఆటోవాలాలు క్షతగాత్రులకు సహాయ సహకారాలు అందించిన సంఘటనలు చాలా ఉన్నాయని వారిని అభినందించారు. పోలీస్ కళాబృందం వారు పాడిన పాటలు రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కల్పించారు. ప్రమాదాలు జరిగితే జరిగే నష్టాల గురించి, తమ కుటుంబ సభ్యులను, కొడుకులను ప్రమాదంలో కోల్పోతే వచ్చే కష్టాలను, నష్టాలను వివరిస్తూ వేదనను తమ పాటలు ద్వారా చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్, ట్రైనీ ఐపీఎస్ అధికారి రాజేష్ మీనా, డీఎస్పీ నాగభూషణం, ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్, ఎస్ఐ నవీన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# పుష్పక విమానాన్ని తలపిస్తున్న ఆటోలు

-పరిమితికి మించి ఎక్కించుకుంటున్న...పట్టించుకోని అధికారులు

-కష్టజీవుల ప్రాణాలతో చెలగాటమాడే వారిపైన చర్యలు శూన్యం

-రోడ్డు ప్రమాదాలలో ఛిద్రమవుతన్న పేద కుటుంబాల బతుకులు

**పెద్దఅడిశర్లపల్లి,పిబ్రవరి09,ప్రభాతవార్త:** బ్రతుకు దెరువు కోసం గ్రామీణ ప్రాంతాలలోని నిరుపేద కూలీలు వేరే గ్రామాంలోని పరిసర ప్రాంతాంలోని వ్యవసాయ పొలలోని వరి నాట్లు,మిరప ఏరుతున్న కూలీలను ఆటో డ్రైవర్లు నిబంధలకు విరుద్ధంగా పరిమితికి మించి ఎక్కించుకోవడం వలన నిత్యం ఏదో ఒకచోట రహదారులు రక్తమోడుతున్న అధికారుల్లో పట్టింపు కరవైంది,మండలంలోని ఆటో డ్రైవర్లు నిత్యం కూలీలను పుష్పక విమానాన్ని తలిపించే విధంగా చాల మంది కూలీలను ఆటోపై భాగాన కూర్చో బెట్టుకొని తీసుకెళ్తున్నారు, ప్రైవెట్ వాహనదారులు అధికారుల అలస్వతాన్ని ఆసారగా చేసుకొని నిబంధనలకు నీళ్ళోదిలి పరిమితికి మించి కూలీలను, ప్రయాణికులను ఎక్కించుకుని వాహనాలను నడుపుతునా న్నరు, ఫలితంగా మండలంలో పలుచోట్ల అనేక ప్రమాదాలు జరిగాయి,జరుగుతూనే ఉన్నాయి,ఈ కారణంగా ఎంతో మంది ప్రాణాలను కోల్పోవడంతో పాటు వీధిన పడిన కుటుంబాలు చాలా ఉన్నాయి,కూలీకి వెళ్లిన వ్యక్తులు క్షేమంగా ఇంటికి చేరే వరకు ఆయా కుటంబాల్లో ఆందోళనలకు గురైతున్నారు,కష్టజీవుల ప్రాణాలతో చెలగాటమాడే వారిపై చర్యలు తీసుకునేవారు కరువవడంతో వాహనదారులు ఇష్టారాజ్యంగా వ్యహరిస్తున్నారు,ఆటోలకు సరైన పత్రాలు లేకపోవడం,డ్రైవర్లకు లైసెన్సులు లేకపోవడంతో ప్రమాదాలకు గురైన వారికి భీమా సౌకర్యాలు కూడా అందటంలేదు,ఇప్పటికైనా సంబందించిన అధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడుపుతున్న వారిపైన కఠిన చర్యలు తీసుకొని అమాయకమైన ప్రజల ప్రాణాలు కాపాడాలని ప్రజలు వేడుకుంటున్నారు.



## గ్యాస్ సబ్సీడీ డేటా ఎంట్రీ పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ వెంకట్రావ్



**పెన్‌పహాడ్,9ఫిబ్రవరి,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో భాగంగా ప్రజాపాలన అభ్యర్థుల ధరఖాస్తుల్లో 500రూపాయల గ్యాస్ సబ్సీడి పొందేందుకు అర్హులైన వారి డేటా ఎంట్రీని వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకట్రావు అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం గ్రామ పంచాయతీలో మహాలక్ష్మి స్కీంను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాలక్ష్మి స్కీంలో భాగంగా 500 రూపాయలకే సబ్సిడి సంబందించిన డేటా ఎంట్రీ,గ్రామంలో స్పెషల్ సానిటేషన్ డ్రైవ్‌ను ఆకస్మికంగా పరిశీలించారు. గ్యాస్ సబ్సీడికి సంబందించి డేటా ఎంట్రీ ఈ రోజు ఖచ్చితంగా పూర్తిచేయాలని సూచించారు.స్పెషల్ సానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా గ్రామంలో ఉన్న కంపచెట్లు, చెత్తా చెదారం తొలగించాలన్నారు. అన్ని రోడ్లు,మురికి కాలువలు శుభ్రం చేయాలని,అదేవిదంగా అన్ని పబ్లిక్ ఇన్స్టిట్యూషన్స్ క్లీన్ చేయాలని, వేసవి కాలం ప్రారంభమైనందున మొక్కలకు నీటిని అందించాలని,ప్రతి ఇంటిలో డ్రై డేని పాటించాలని సూచించారు. గ్రామంలో పారిశుధ్యం,కంపచెట్లు అస్తవ్యస్తంగా ఉండటంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తహాసీల్దార్ మందడి మహేందర్‌రెడ్డి, ఎంపిడివో వెంకటాచారి, ఆర్ఐ ధైద స్వప్న,పంచాయతీ కార్యదర్శి అఖిల్,తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి నితిస్ గడ్కరీని కలిసిన ఎంపి బడుగుల



**కేతేపల్లి, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త:** కేంద్ర రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీని ఢిల్లిలోని వారి నివాసంలో శుక్రవారం రాజ్యసభ సభ్యులు ఎంపి బడుగుల లింగయ్య యాదవ్ కలిశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకి సంబంధించిన పలు అంశాలను వారికి వివరించారు. ఎన్‌హెచ్ 65రోడ్డును మల్కాపూర్ నుండి నందిగామ వరకు సూర్యాపేట మీదుగా ఆరులైన్ల కలిగిన రోడ్డును వెంటనే నిర్మించాలని వారు తెలిపారు. ప్రమాద హెచ్చరిక తెలిపే బ్లాక్ స్పాట్ 17 మునుగోడు, నకిరేకల్, సూర్యాపేట, కోదాడ వరకు ఏర్పాటు చేయాలని, జాతీయ రహదారికి ఇరువైపులా ధర్మోజిగూడెం నుండి ఎల్లగిరి వరకు కొత్త సర్వీస్ రోడ్డును ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్‌హెచ్ మల్కాపూర్ నుండి నందిగామ వరకు అండర్ పాస్‌లు అలాగే జాతీయ రహదారికి ఇరువైపులా సర్వీస్ రోడ్డు వెంట డ్రైనేజీ వెంటనే ఏర్పాటు చేయాలని వారు కేంద్ర రవాణా శాఖ మంత్రికి తెలియజేశారు.

## అర్హులైన వారందరికీ ఆరు గ్యారంటీ పథకాలు

### - జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు

**గరిడేపల్లి ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అమలు చేసే ఆరు గ్యారంటీ పథకాలను అందించేందుకు కృషి చేస్తున్నట్లు సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు అన్నారు. గరిడేపల్లిలో శుక్రవారం ప్రజాపాలనలో చేసుకున్న దరఖాస్తులలో మిస్ మ్యాచ్ అయిన వాటిని గుర్తించి వారి వద్దనుంచి సరైన వివరాలను సేకరించే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. గరిడేపల్లిలో 581 మిస్ మ్యాచ్ ఉండగా 5రోజుల్లో పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. రేషన్ కార్డులు లేనివారికి ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేసిన అనంతరం ఈపథకాలు వర్తిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పెండెం సుజాత శ్రీనివాస్‌గౌడ్, ఎంపిడివో వనజ, తహసిల్దార్ కవితారెడ్డి, ఎస్ఐ వెంకటరెడ్డి, ఏపివో రాయికింది సురేష్, పంచాయితీ కార్యదర్శి సురేష్, ఫీల్డ్ అసిస్టెంట్ మేకపోతుల సరిత, గ్రామపంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.